

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి





నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు అందరూ సహకరించాలని 09 హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఆర్ఓ లతో నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొన్నారు. ఈ అయన మా ట్లాడుతూ ఏప్రిల్ 18 నుండి 25 వరకు కలెక్టరేట్లోని తన చాంబర్‌లో హైదరాబాద్ లోకసభ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్లను తాను స్వీకరించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ నియోజక వర్గంలో 1944 పోలింగ్ కేంద్రాలు, 22, 06,654 (1120936 మంది పురుష ఓటర్లు 1085531మంది మహిళా ఓటర్లు,202 థర్డ్ జెండర్) ఓటర్లు ఉన్నారని తెలిపారు. హకీంపేట్‌లోని ఎంబీసీ హైస్కూల్ లో ఉన్న పోలింగ్ స్టేషన్ నెంబర్ 218 ని టోలిచౌకి కేయేస్ హైస్కూల్ లోకి, హకీంపేట్ ఎంబోసి పాఠశాలలోని 219 పోలింగ్ స్టేషన్‌ను టోలిచౌకిలోని ఎంసీహెచ్ కాలనీ మున్సిపల్ వార్డు ఆఫీస్‌కు మార్చుటకు ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమాలి అమలులోకి వచ్చినందున మతం, కులం, ప్రాంతం పై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం తప్పుడు ప్రచారం చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవ డం జరుగు తుందన్నారు. అడ్వర్టయిజ్‌మెంట్‌లు ప్రకటనల కోసం 48 గంటల ముందు ఎంసీఎంసి దరఖాస్తు చేసుకొని అను మ తులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఈసీఐ నిర్దేశించిన ఫార్మాట్స్‌లో తమ యొక్క క్రిమినల్ అంటిసిడెంట్స్ యొక్క వివరాలను సి1, సి2, సి3, సి4, సి5లో దినపత్రికలు, టీవీ ఛానల్ లో ప్రచురితం చే యాలన్నారు. ఎన్నికలలో అక్రమాలు జరిగితే 1950 నెం బర్ ద్వారా, సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు న్నారు. ఎన్నికల ప్రవ ర్తనానియామావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసు కునే అవకాశం ఉందని అన్నారు. ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా వివిధ రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సీపీఐ పి. నాగేశ్వర్, సత్యనారాయణ, సీపీఐ(ఎం) ఎం.మీనా, బీజేపీ వి.ఎస్.భరద్వాజ, యమన్ సింగ్, కొల్లూరు పవన్ కుమార్, బీఆర్ఎస్ గగన్ యాదవ్,కాంగ్రెస్ పి రాజేష్ కుమార్, బి.సతీష్ గౌడ్, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలను ఏర్పాటు చేయండి..!

- పలువురు దాతులు, సేవా సంస్థలు ముందుకు రావాలి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

మండే ఎండలో వెళ్తున్న వారి దాహార్తిని చలివేంద్రాలు తీరుస్తాయి. కానీ, ఈ ఏడాది ఏప్రిల్ మాసంలోనే ఎండలు ఎక్కువగా కొట్టడం వల్లన ప్రజలు ఉష్ణోగ్రతకు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని పలువురు స్థానికులు తెలిజేశారు. మండే ఎండలు జనాన్ని పరేషాన్ చేస్తున్నాయని, ఉదయాన్నే బయటికి రావాలంటే భయపడుతున్నార న్నారు. ఆఫీస్‌కి వెళ్ళే వారు రోజూ వారి పనులు చేసుకునే వారు, కూలీలు, బస్సులు, ఆటో నడిపే వారు, లేబర్స్, ఇలా నిత్యం రోడ్డు పై రవాణా చేసేవారు ఎండలకు బయపడి బయటకు కూడా సరిగ్గా వెళ్లలేకపోతున్నట్లు తెలిపారు. ఈ ఎండలకు పలు కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని బాటసారులు కోరుతున్నారు. ప్రజలు పలు పనుల కోసం బయటకు వెళ్లినప్పుడు ఈ చలివేంద్రాలు సాయంతో దాహాన్ని తీర్చుకుంటారన్నారు. కానీ ఇప్పటి వరకు అటు పాలకులు పట్టింపు లేదని ఎక్కడ చలివేంద్రాల ఏర్పాటు చేయడం లేదని విమర్శిస్తున్నారు. గోషామహల్ నియోజకవర్గంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పలువురు ప్రజలు, దాహార్తులు ఆశతో స్వచ్ఛంద సంస్థల కోసం ఎదురన్నారు. ప్రతీ ఏడాది ఏదో ఒక స్వచ్ఛంద సంస్థ వారు నియోజకవర్గంలో ని కోఠి చౌరస్తా, అబిడ్స్ చౌరస్తా, రామ్ కోఠి చౌరస్తా,నాంపల్లి పాత కలెక్టరేట్ రోడ్, ప్రణాపూర్ గాంధీ చౌరస్తా, బేగంబజార్ చౌరస్తా, అఫ్జల్ గంజ్ లైబ్రరీ, ఆగాపురం, గాంధీభవన్ రోడ్, బషీర్బాగ్ చౌరస్తా, సిబిఎస్ బస్ స్టాప్, కోఠి , పుత్లి బౌలి చౌరస్తా, ఐఎంఏ రోడ్ తదితర ప్రాంతాల్లో ప్రజల దాహాన్ని తీర్చడానికి చలి వేంద్రాలు, మజ్జిగ ప్యాకెట్లు, ప్రతీ రోజూ పంపిణి చేసే వారన్నారు. కానీ ఈ ఏడాది ఏ ఒక్క సంస్థ వారు కుడా చలివేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన పలువురు బాటసారులు ఇబ్బందులు పడుతున్నాట్లు తెలిపారు. గతంలో పలురకాల స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేశాయని గుర్తు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు, స్పెషల్ ఆఫీసర్స్ చలి వేంద్రాలు, ఏర్పాటుకు కృషి చేయాలి అని పలువురు ప్రజలు కోరుతున్నారు.

శక్తి వనరుల సద్వినియోగం మానవాళి కర్తవ్యం..



- ఉస్మానియా విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.లక్ష్మి నారాయణ

నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రకృతిలో సహజంగా ఉన్న అనేక రకాల శక్తివ నరులను సద్వినియోగం చేసుకోవడం మానవాళి కర్తవ్య మని ఉస్మానియా విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.లక్ష్మి నారాయణ అన్నారు.కౌన్సిల్‌ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రి యల్ రీసెర్చ్ సంస్థ సౌజన్యంతో ప్రభుత్వ సిటీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అడ్వాన్సస్ ఇన్ ఎనర్జీ మెటీరియల్స్ అండ్ డివైజెస్' అనే అంశంపై జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనీ మాట్లాడు తూ ఆ ప్రకృతి శక్తివనరులే అన్ని వ్యవస్థలను నడిపిస్తాయ న్నారు. అందు వలన వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు సృష్టి ంచవచ్చున్నారు. వనరులను గ్రహిం చటమే కాకుండా విశి ష్టమైన శక్తి వనరులను తయారు చేసే దిశగా పరిశోధనలు సాగాలని ఆకాంక్షించారు. విద్యా ర్థులు డిగ్రీకే పరిమితం కాకుండా ఉన్నత విద్యార్జన దిశగా, పరిశోధన వైపుగా అడుగులు వేయాలని సూచిం చారు. శతవసంతాల సిటీ కళాశాల తెలంగాణ కీర్తికి సంకేతమని,ఈకళాశాలభవన నిర్మాణ శైలి అపూర్వమన్నారు. ప్రముఖ సంఘసేవ కులు నక్కా శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత చదువుల కోసం విదేశాల వైపు చూడకుండా స్వదేశంలో నే చదువు కుని దేశాభివృద్ధికి పాటు పడాలని పిలుపుని చ్చారు.సభకు అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్. విప్లవ్ దత్‌శుక్లా మాట్లాడుతూ.. జాతీయ సదస్సును విజ య వంతంగా నిర్వహించిన భౌతిక శాస్త్ర విభాగాన్ని అభి నందిం చారు. సదస్సు సమన్వయ కర్త డాక్టర్.కె.పర్వ తాలు రెండు రోజుల సాంకేతిక సమావేశాల నివేదికను సమర్పించారు. ఐఐటి హైదరాబాద్ ఆచార్యులు డాక్టర్. సూర్యనారా యణ, హైదరాబాద్ సెంట్రల్ యూ నివర్సిటీ ఆచార్యులు డాక్టర్. ప్రతాప్, డాక్టర్.బషీద్, భౌతిక శాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్. నైన వినోదిని, సదస్సు సహా య సమన్వయకర్త డాక్టర్. వాసుదేవరెడ్డి, డాక్టర్. చిన్ని కృష్ణ, డాక్టర్. లక్ష్మీ శ్రీనివాస్, డాక్టర్.యాదయలు పాల్గొ న్నారు. సదస్సులో పత్ర సమర్పణ చేసిన ఆచార్యులకు అతిథులు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.రెండు రోజుల జాతీ య సదస్సులో వివిధ విశ్వ విద్యా లయాల, కళాశాలల ఆచార్యులు 90 మంది పత్ర సమర్పణ చేశారు. వివిధ దేశాల శాస్త్రవేత్తలు అంత ర్జాలం ద్వారా ప్రసంగించారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్లు చిత్తశుద్ధితో పని చేయాలి

- హైదరాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





నవతెలంగాణ-సిటీబ్యూరో

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు ప్రతి పనిని సమర్థవంతంగా చిత్తశుద్ధితో ఎలాంటి తప్పులు లేకుండా పనిచేయాలని హైదరాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం సమావేశ మందిరంలో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రణాళిక బద్ధంగా ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితమైన డేటాను నమోదు చేయాలన్నారు. ట్విట్టర్‌లో వచ్చిన ఫిర్యాదులను గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని, సువిధ అనుమతులను ఎప్పటికప్పుడు ఇచ్చేలా ప్రో ఆక్టివ్ గా ఉండాలని అన్నారు. సోషల్ మీడియా సోషల్ మీడియాలో వచ్చే వాటిని చూడాలని, సి విజిల్ యాప్ లో వచ్చే ఫిర్యాదులు 100 నిమిషాలలో సకాలంలో డిస్పోస్ అవుతున్నాయా లేదా అని పరిశీలించాలని, నామి నేషన్ అప్లోడ్, నామినేషన్ల ఉపసంహరణ, ఫైనల్ అభ్యర్థుల జాబితా, ఓటర్ టర్న్ అవుట్ రౌండ్ వైస్ గా రౌండ్స్, కౌంటింగ్, ఫలితాల వెల్లడి తదితర అంశాలన్నీ సమర్థవంతంగా, ప్రణాళిక బద్ధంగా, తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. గురు వారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో హాజరుకాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రజిత, హెచ్ హెచ్ పి కుమార్ యాదవ్, ఎలక్షన్స్ తహసిల్దార్ జహురుద్దీన్, ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



చిన్న కొండ చిలువ మృతి

నవతెలంగాణ-బంజారాహిల్స్

జిహెచ్‌ఎంసి పరిధిలోని కేబీఆర్ పార్క్ ప్రధాన రహదారి వద్ద బీఆర్ఎస్ భవన్ ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్‌పై ఓ కొండచిలువ మృతి చెందింది. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ కేబీఆర్ పార్క్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో కొన్ని గంటల వరకు వారు రాకపోవడంతో ఆ పామును ఎవరో కర్రలతో కొట్టి చంపినట్లు స్థానికులు తెలిపిన సమాచారమిచ్చినట్లు తెలిపారు.

టీఎస్ సెట్ సభ్య కార్యదర్శిగా ప్రొ.జి.నరేష్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష (టీఎస్ సెట్) సభ్య కార్యదర్శిగా ఓయూ కామర్స్ కళాశాల వాణిజ్య శాఖ ప్రొ. జి. నరేష్‌రెడ్డి నియమిస్తు ఓయూ వీసీ ప్రొ.రవీందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ప్రొఫెసర్ జి. నరేష్‌రెడ్డి ఇప్పటి వరకు టీఎస్‌సెట్ సమన్వయకర్తగా పనిచేశారు. ప్రస్తుతం అయిన ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు.

ఇఫ్తార్‌లో పాల్గొన్న పద్మారావు

నవతెలంగాణ-ఓయూ



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ నియోజవర్గంలోని సీతాఫల్ మండి డివిజన్ వారిసి గూడ లోని షాబాద్‌గూడ కౌసల్ నాన్ మహల్ ప్రాంతంలో మైనా రిటీ నాయకులు మహమ్మద్ లైక్ (ఏర్పాటు చే సిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి టి.పద్మా రావు గౌడ్ పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హేమ, యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రామేశ్వర్ గౌడ్ , మైనారిటీ నాయకులు కరీం , పాషా ఖాద్రి , ఖదీర్ , గౌస్ , జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

- రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత ఎన్నికల సంఘం గుర్తించిన అత్యవసర సర్వీస్ శాఖల సంబంధించిన ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురుశెట్టి అన్నారు. అత్యవసర సర్వీస్ శాఖ నోడల్ అధికారులతో పోస్టల్ బ్యాలెట్ పై జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర సర్వీస్ శాఖలకు సంబంధించిన శాఖకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఒక నోడల్ అధికారి నియమించి వివరాలను అందజేయాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేవారు ఫారం-12డీ పూర్తిగా నింపి దానితో పాటు ఓటరు గుర్తింపు కార్డు జత చేస్తూ సంబంధిత హెడ్ ఆఫీసర్ అటెస్టెడ్ చేసి రిటర్నింగ్ అధికారి వద్ద ఈ ఏప్రిల్ 15 తేదీలోగా అందజేయాలని కోరారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తారని, అర్హత ఉన్న వారికే ఓటు వేసే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఎపిక్ కార్డు ఉంటే సరిపోదు, ఓటర్ జాబితాలో పేరుందో లేదో పరిశీలన చేసుకోవాలని.. ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా మీ ఎపిక్ నంబర్‌తో పరిశీలన చేసుకోవచ్చునని అన్నారు. ఒక సారి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు నిర్ణయించిన పిదప పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేస్తానని అనుకుంటే కుదరదని, ఓటరు జాబితాలో మార్కు వేసి నందున పిఓ ఓటు వేయడానికి అవకాశం ఇవ్వరని అన్నారు. ఓటు ఏ నియోజకవర్గంలో ఉందోఅక్కడ పోలింగ్ రోజున వేసేందుకు ప్రభుత్వ ఉద్యోగికి ప్రత్యేక సీఎల్ అనుమతి ఇస్తూ కేంద్ర ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించినట్టు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ఇదివరకే ఎన్నికల విధులు నిర్వహించిన వారికి ఫారం-12డీ ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. ఇప్పటికే ట్రైనింగ్ తరగతుల సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకు నేందుకు ఫారం-12 అందజేయడం జరిగిందన్నారు. పార్ల మెంట్ ఎన్నికల కోసంతో పాటు కంటో న్మెంట్ అసెంబ్లీ ఎన్నికలకు కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చునన్నారు. పోస్టల్ బ్యాలెట్ అందజేసిన వారికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు మే3 నుండి 8 వరకు ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద అవకాశం ఉందని, నిర్ణయించిన తేదీలలో కాకుండా 8 తర్వాత పోస్టల్ బ్యాలెట్ వేస్తానని రిటర్నింగ్ అధికారి వద్దకు వస్తే సంబంధిత హెడ్ బాధ్యుడిని చేసి సం బంధిత అధికారి చర్యలకు వెనుకాడమన్నారు. హైదరాబాద్, సికింద్రా బాద్ పార్లమెంట్ పరిధిలో అత్యవసర సేవల ఉద్యగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ జాయింట్ సీఇఓ ఆకాష్, డీఆర్ ఓ వెంకట చారి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధి కారి డిప్యూటీ కలెక్టర్ అర్చన, అడిషనల్ కమిషనర్ (ఎలక్షన్) మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంటర్ కాలేజ్ కల్చరల్ పోటీలు

- పెయింటింగ్ పోటీల్లో పోటాపోటీగా పాల్గొన్న విద్యార్థులు
- జోష్‌ని నింపిన నృత్య పోటీలు..26న బహుమతుల ప్రదానం
- డీన్ ప్రొ.రాజేంద్ర నాయక్



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఉస్మాని విశ్వవిద్యాలయం ఆఫీస్‌ఆఫ్ డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ వారి ఆధ్వ ర్యంలో రెండవ రోజుల పాటు నిర్వ హించిన ఉస్మాని విశ్వవిద్యాలయం ఓయూ ఇంటర్ కాలేజేట్ కల్చరల్ కాంపిటీషన్స్ 2023-24 పోటీలు గురువారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. డీన్ స్టూడెంట్ అఫైర్స్, కార్యక్రమ కన్వీనర్ ప్రొఫెసర్ బి.రాజేందర్‌నాయక్ మాట్లాడుతూ పోటీల్లో విద్యార్థులు జోరుగా హుషారుగా ఉల్లాసంగా ఉత్సహంగా పాల్గొన్నారు. ఓయూ క్యాంపస్, కాన్సెంట్ , అఫ్లియేషన్ కళాశాలాలకు సంబంధించిన యూజీ, పీజీ అభ్యసిస్తున్న 1158 మంది విద్యార్థిని, విద్యార్థులు 168 కళాశాలాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని ప్రొ.బి.రాజేందర్ నాయక్ చెప్పారు. విజేతలకు 26న, ఓయూలో జరిగే కార్యక్రమంలో బహుమతులు అందజే స్తామన్నారు. సీనియర్ ప్రొఫెసర్ మాజీ హెడ్ ప్రొఫెసర్ డి.సూర్య ధనుంజయ్, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రొఫెసర్ కె.కృష్ణచైతన్య, ఆఫీస్ ఉద్యోగులు సూరజ్, మధు , ప్రేమ్ కుమార్ అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏవీస్ ఆస్పత్రి 23వ నూతన శాఖ ప్రారంభం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎవీస్ ఆస్పత్రిలో కొత్తశాఖలతో సేవల విస్తరణలో భాగంగా 23వ శాఖను నూతనంగా ప్రారంభించినట్లు నిర్వా హకులు తెలిపారు. వాస్క్యులర్ రంగంలో భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిన ఎవీస్ ఆస్పత్రి తమ సేవలను మరింత విస్తరించిందని, దీనిలో భాగంగా గురువారం కూకట్ పల్లిలో ఎవీస్ హాస్పిటల్స్ నూతన శాఖ ప్రారంభ మైందని ఆసుపత్రి ఎండీ , ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియోలజిస్ట్ డాక్టర్ రాజా.వి.కొప్పాల కొత్త ఆసుపత్రి సేవలకు అంకురార్పణ చేశారని ఈ సందర్భంగా తెలిపారు. డాక్టర్ రాజా మాట్లాడుతూ కూకట్ పల్లి శాఖ ప్రారంభంతో తమ ఆసుపత్రి శాఖలు 23కు చేరాయని, త్వరలో మరిన్ని శాఖల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఇక్కడ కూడా నిరంతర సేవలు అందుతాయన్నారు. వేరికోస్ వెయిన్స్ విభాగంలో మరిన్ని ఆధునిక విధానాలను అందుబాటులోకి తెస్తున్నామని, అంతేగాక నూతనంగా క్లాక్స్ అనే చికిత్సతో వేరికోస్ వెయిన్స్‌ను పూర్తిగా తొలగించే ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఇప్పటికే తమ అన్ని శాఖలలోనూ సుమారు 3500 రూపాయిల విలువైన కలర్ డాప్లర్ టెస్ట్‌ను ఉచితంగా చేస్తున్నామన్నారు.ప్రధాన ఆసుపత్రిలో సేవలు యధావిధిగా అందుతాయని తెలిపారు. నూతన కార్యాలయ ప్రాంగణాన్ని ఆసుపత్రి డైరెక్టర్ సురేఖ రాజా ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఆసుపత్రి డైరెక్టర్లు టి. శ్రీనివాస్, భరత్, వైభవ్ , డాక్టర్ సంపత్ , డాక్టర్ మల్లీశ్వరి , డాక్టర్ బిందు, ఆసుపత్రి అధికా రులు సుదీప్త, రాఘవన్, రవికిరణ్, కుమార్, , హర్ష, నాగేశ్వరరావు, బడే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'స్విమ్మింగ్‌పూల్‌ను అందుబాటులోకి తేవాలి'




నవతెలంగాణ-ఓయూ

స్విమ్మింగ్ పూల్‌ను ఓపెన్ చెయ్యకుండా, మరమ్మతులు చేపట్ట కుండా పబ్బం గడుపుతున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రాజేష్ కుమార్‌ని గురువారం ఏబీవీపీ విద్యార్థులు నిలదీశారు. వెంటనే రాజీనామా చెయ్యాలి లేదంటే వెంటనే రేపు స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించలన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్‌కు మరమ్మతులు చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు అలివేలి రాజు,దృహాన్, శివ, కోఠి జైవీర్,నవీన్,శ్రీకాంత్, శివ, మ హేష్, శ్రీకాంత్,అనిల్, పాల్గొన్నారు.

15 రోజుల్లో ప్రారంభం: స్విమ్మింగ్ పూల్‌కు సంబంధించిన పనులు దానికి చేయించాల్సిన మరమ్మతుల పనులపై ఓయూవీసీతో సాయంత్రం ఓయూ ఏబీవీపీ విద్యార్థులు భేటీ ఐయ్యారు. స్పందించిన ఓయూ వీసీ ప్రొ.రవీందర్‌యాదవ్ నేటి నుండి స్విమ్మింగ్ పూల్ మరమ్మతు పనులు చేపట్టి 15 రోజుల్లో స్విమ్మింగ్ ఫుల్‌ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు హామీ ఇచ్చారని విద్యార్థులు పేర్కొ న్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ రాజేష్ కుమార్, ఏబీవీపీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓయూ మాజీ రిజిస్ట్రార్ మృతి.. పలువురు నివాళులు

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ రిజిస్టర్, మైక్రోబయాలజీ ఫౌండర్ హెడ్ ప్రొ.హన్మంలు పొలాస గురు వారం మధ్యాహ్నం హైదరాబాద్ హబ్సిగూడాలో తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. అనంతరం అయిన అంత్యక్రియలు గురువారం సాయంత్రం జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో సాయంత్రం కుటుంబ భ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. అయిన 1974సంలో ఓయూలో మైక్రో బయాలజీ విభాగాన్ని స్థాపించి విభాగ అభివృద్ధికి విశేష సేవాలు అందజేశారు. ఇక రిజిస్టర్‌గా ఓయూ అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చారు. అయిన మృతి ఓయూ అధికారులు నిజం కళశాల ప్రిన్సిపాల్ ప్రొ.బీమా,హెచ్‌సీడీసీ డెరైక్టర్ డా.సందీప్త బూర్గుల, అయిన పరిశోధన విద్యార్థులు ఆయనకు సంతాపం వ్యక్తం చేశారు.

వెంకట్ గరిక పాటి సేవ విశిష్టం : ప్రకాష్ చంద్రబారర్

నవతెలంగాణ-కల్చరల్



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉన్నత పదవీ భాధ్యతలు నిర్వర్తిస్తూ కూడా అధ్యాత్మిక సాహితీ సేద్యం చేస్తున్న వెంకట్ గరికపాటి సేవ విశిష్టమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ ప్రకాష్ చంద్రబారర్ అభినం దించారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై శ్రీ రామ సాం స్కృతిక సేవా సంస్థ నిర్వహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వెంకట్ గరికపాటి ఇరవై వ రచన చిన్న తిరుమలయ్య సంకీర్తనల పై వ్యాఖ్యాన సహిత చిన్మయ చింతనం సంపుటి ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాష్ చంద్ర పాల్గొని సంపుటిని అవిష్కరించి మాట్లాడారు. అన్నమాచార్యులు సంకీర్తనల పై వెంకట్ గతంలో మెచ్చ తగ్గ వ్యాఖ్యానం చేసి ప్రశంసలు పొందారని గుర్తు చేశారు సంకీర్తనల భాషా సంపద ను ముందు తరాలకు వెంకట్ తన వంతుగా అందిస్తున్నారని ప్రశంసించారు. వెంకట్ సంస్కార వంతుడు నిబద్ధత కల వారని అన్నారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త సుధామ మాట్లడుతూ చిన్న తిరుమలయ్య వాగ్గేయకారులు అన్నమయ్య మనుమడు అని తాత వారసత్వంగా అయన సంకీర్తనలు రచన చేశారని వివరి ంచారు. వారి హృదయాన్ని ఆవిష్కరించే విధంగా వెంకట్ వ్యాఖ్యానం చేస్తున్నారని కొనియాడారు. వేదికపై జోసఫ్, ఉమా వెంకట్, మమత ప్రకాష్ బరార్ గరికపాటి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం తొలుత నూట ఎనిమిది మంది శిష్య బృందంతో గురువు శ్రీనిధి తిరుమల సప్తగిరి సంకీర్తన పేరిట అన్నమయ్య కీర్తనలు మధురం గా గానం చేసి శ్రోతలను ముగ్ధులను చేశారు.

రాజకీయ ప్రయోజనాల పాలన వద్దు



- రాష్ట్రీయ మానవ్ పార్టీ

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రస్తుతం దేశంలో రాజకీయాలు వ్యాపారమైన తరుణంలో సేవా దృక్పథంతో పాలన అందించడమే లక్ష్యంగా తమ పార్టీని స్థాపించినట్లు రాష్ట్రీయ మానవ్ పార్టీ (ఆర్ఎంపీ) జాతీయ అధ్యక్షుడు ఎం.యోగేష్ శెట్టి అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ విలేకర్ల సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేసిన సత్యానంద డేవిడ్ పాల్‌కు నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో విద్యా, వైద్యంతో పాటు రాజకీయాలు వ్యాపారంగా మారాయని, సామాజిక స్పృహ కలిగి దేశానికి సేవ చేసే ఉన్నత లక్ష్యం కలిగిన పేదవారు రాజకీయాల్లోకి రాలేని దుస్థితిని ప్రస్తుత పార్టీలు తీసుకువచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రాంతాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతున్న విధానాన్ని ప్రజలు గమనిస్తున్నార న్నారు. ఈ నేపథ్యంలోనే ఇలాంటి స్వార్థ ప్రయోజనాలను ఆశించకుండా ప్రజాసేవ కోసం ముం దుకు వచ్చే వారిని ప్రోత్సహించే లక్ష్యంతో పార్టీని స్థాపించామన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో దేశవ్యాప్తంగా 130కి పైగా స్థానాల నుంచి పోటీ చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పార్టీ నూతన ఉపాధ్యక్షురాలు కె వి గీతా కుమారి, ప్రధాన కార్యదర్శి బెజవాడ రవి కుమార్, కనకం రమేష్,కనకం అనురాధ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత వైపు ప్రతీ ఒక్కరు అడుగులు వెయ్యాలి



- చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జీహెచ్‌ఎంసీ సిబ్బంది

నవతెలంగాణ-ముషీరాబాద్

తమ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛత వైపు ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని ముషీ రాబాద్ సర్కిల్ 15 జీహెచ్ఎంసీ అధికారులు సిబ్బంది పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గంలో రోడ్ల పైన చెత్తాచెదారం వెయొద్దని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ ఎంసీ అధికారులు సిబ్బంది మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి బస్తీలో స్వచ్ఛత పరి శుభ్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. కాళీ ప్రదేశాల్లో చెత్తను వేయకూడదన్నారు. తమ ఇంటి చెత్తను చెత్తను తరలించే ఆటో వాళ్లకి ఇవ్వాలని కోరారు. అది కాకుండా రోడ్ల పైన చెత్తను వేయడం వలన మన పరిసరాలు అపరిశుభ్రంగా మారి మనమే అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. రోడ్లపైన చెత్తను వేస్తే భారీ జరిమానాతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని అధికారం తెలిపారు. ప్రజలు సహకరించి పరిశుభ్రత వైపు అడు గులు వేయాలని కోరారు. ఈ కార్యక్ర మం లో జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

మార్నింగ్ వాకర్లతో సమావేశమైన సునీతరెడ్డి, శ్రీగణేష్





నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ పార్టీ మల్కాజగిరి పార్లమెంటు అభ్యర్థి సునీతారెడ్డి కంటోన్మెంట్ సీనియర్ పార్టీ నియోజకవర్గ ఆశావాది శ్రీగణేష్ గురువారం ఉదయం మార్నింగ్ వాకర్లతో సమా వేశమయ్యారు. బోయినపల్లి, పలు పార్కులలో అలాగే ఆరో వార్డులోని పలు ప్రాంత పార్కు వాకర్లను కలిసి పలు అంశాలపై ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. శ్రీ గణేష్ ఈసారి కంటోన్మెంట్ ప్రాంతంలో ఓటర్లు రెండు ఓట్లు వేయాల్సి ఉంటుందని, ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థికి రెండవది పార్లమెంట్ అభ్యర్థికి వేయాల్సి ఉంటుందని వివరించారు అయితే వాకర్లు వారి అమూల్యమైన ఓట్లు కాంగ్రెస్ పార్టీకే వేయాలని కూడా వారు కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజానీకానికి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథ కాలు అమలు చేస్తున్నారని కూడా శ్రీ గణేష్. ఈ సందర్భంగా వాకర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బద్దం బలవంత్ రెడ్డి బ్లాక్ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి శామ్యూల్, సదానంద్ సంజీవ, శరత్ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

- మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్



ఇఫ్తార్ విందులతోనే మత సామరస్యానికి ప్రతీక అని ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాంనగర్ డివిజన్ దయారామార్కెట్ బంధన్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం మాజీ అధ్యక్షుడు వాహేద్ అలీ ఆధ్వ ర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బంధన్ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు రహీమ్ ఖాన్, సలీమ్ అండ్ సన్స్ స్నాక్స్ అందచేశారు. గురువారం ఇఫ్తార్ విందు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పండ్లను తినిపించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ హిందు, ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిరిగిరి శ్యామ్, సత్యనారాయణ, సిద్దిక్, వెం కటేష్, సమీర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు చర్యలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు..!
- సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్

నవతెలంగాణ- బేగంపేట్



సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ఆధ్వ ర్యంలో జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేసి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివ రించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఎన్నికలు ముగిసిన అనంతరం జిల్లా ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులతో కూడిన చిత్రపటాన్ని అందజేశారు. జిల్లా ఏర్పాటు విషయంలో తనవంతు మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని గతంలోనే ప్రకటించి నేడు ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లిన దానం నాగేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాల్ రాజ్ యాదవ్, సభ్యులు అశోక్, కృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, జగ్గయ్య తదితరులు ఉన్నారు.

సహారా ఆర్థిక దోపిడీ దారులను అరికట్టండి

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు బాధితుల విజ్ఞప్తి

నవతెలంగాణ-బంజారాహిల్స్



డిపాజిటర్లకు చెల్లించాల్సిన డబ్బు చెల్లించకుండా నిషేధానికి గురైన సహారా సంస్థ ఆర్థిక దోపిడీని అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సహారా బాధితులు విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో బాధి తులు పూజిత, గణేష్ నర్సింగ్‌లు మాట్లాడారు. సెక్యూరి టీస్ అండ్ ఎక్స్ చేంజ్ బోర్డు అఫ్ ఇండియా (సెబీ) తో పాటు ఆర్థిక నియంత్రణ సంస్థలు ఎలాంటి డిపాజిట్లు స్వీకరించొద్దంటూ నిషేధం విధించిన ఇప్పటికీ సహారా పేరుతో అక్రమంగా ప్రజల నుంచి డిపాజిట్లు స్వీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కోట్లాది రూపాయలు డిపాజిటర్లకు ఏజెంట్లకు చెల్లించకుండా ఆర్థిక దోపిడీకి పాల్పడ్డ సంస్థ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్న అనుమానాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో వీరి ఆగడాలు పెట్రేగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత నాలుగేండ్లుగా న్యాయపోరాటం చేస్తుండగా సౌత్ జోన్ డైరెక్టర్ రావిపాటి రామకోటేశ్వంరావును నగరసీపీ శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక చొరవతో బుధవారం అరెస్టు చేశారని తెలిపారు. ఈ అరెస్టు బాధితులకు సంతోషం కలిగించిందని భవిష్యత్తులో పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్న ఆశ చిగురించింద న్నారు. ఓవైపు సౌత్ జోన్ డైరెక్టర్ అరెస్టు జరుగుతున్న సమయంలోనే ఉప్పల్‌కు చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి నుంచి రెండు కోట్ల రూపాయల డిపాజిట్‌ను స్వీకరిం చారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బాధల కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రత్యేక బాధితుల సంఘాన్ని ఏర్పాటు చేసి న్యాయపోరాటం చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే ఢిల్లీలోని థీస్ హజారే న్యాయస్థానంలో 127 మంది బాధితులు కేసులు వేశారని, తెలుగు రాష్ట్రాలలో డిపాజిట్లు స్వీకరించకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా రాష్ట్రాల్లోని ఆ సంస్థకు చెందిన కార్యాలయాలను సీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. సహారా సంస్థకు చెందిన ఆస్తులను గుర్తించి విక్రయాలు జరగకుండా కాపాడాలని కోరారు.

హరిప్రసాద్ సేవల్లో దక్షిణాసియావృద్ధి సాధ్యం

- మేనేజింగ్ డైరెక్టర్‌గా వరుణ్‌ఖన్నా



నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతదేశంలో అతిపెద్ద కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ ప్రదాత క్వాలిటీ కేర్ మార్క్యూ గ్లోబల్ ఇన్వెస్టర్లు బ్లాక్‌స్టోన్, టీపీజీ మద్దతుతో దక్షిణాసియాలో వృద్దే లక్ష్యంగా క్వాలిటీ కేర్ గ్రూప్ చైర్మెన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా డాక్టర్ హరి ప్రసాద్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌గా వరుణ్ ఖన్నాను నియమించినట్లు నిర్వాహ కులు తెలిపారు. వరుణ్‌ఖన్నా మాట్లాడుతూ డాక్టర్ హరి ప్రసాద్‌కు ముప్పై సంవత్సరాల అనుభవంతో పాటు అపోలో గ్రూప్ ఆస్పత్రిలో ప్రెసిడెంట్‌గా ఉన్నారన్నారు. అపోలో ఆస్పత్రిలో 1,200 పడకల నుంచి 10 వేల పడకల స్థాయికి ఎదగ డంలో ఆయ న కీలక పాత్ర పోషించారన్నారు. సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఛైర్మెన్‌గా కూడా పని చేస్తున్నా రని గుర్తు చేశారు. రాయల్ కాలేజ్ ఆఫ్ ఎమర్జెన్సీ మెడి సిన్, యూకే, ఇంటర్నేషనల్ ఫెడరే షన్ ఆఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్ అయనను ఫెలోషిప్‌తో సత్కరించిందని, ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయం గ్లోబల్ ఎండీ ప్రోగ్రామ్‌కు క్యాంపస్ డీన్‌గా, ఆసి యాలో మొ ట్టమొదటి ఆరోగ్య నగరమైన హైదరాబా ద్‌లో అపోలో హెల్త్ సిటీని స్థాపించడంలో ఆయన సాయం ,వైద్య నైపుణ్యాన్ని, తిరుగులేని దృష్టిని, వైద్య విజ్ఞాన రంగంలో నేర్చుకున్న విషయాలను సంస్థకు తీసు కురా వడంలో ఆయన కృషి ఉందన్నారు. హెల్త్‌కేర్ రంగంలో పద్నా లుగు సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న తనకు క్వాలిటీ కేర్‌లోని మూడు ఆస్పత్రుల్లో సుమారు 4500 పడకల ఆస్పత్రి మేనేజింగ్ డైరె క్టర్ బాధ్యతలు ఇవ్వడం తన వృత్తికి గుర్తింపు బాధ్యతగా స్వీకరిస్తున్నానని తెలిపారు.

బాండు నగదు వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్‌డబ్ల్యు యూ (ఐఎన్‌టీయూసీ) సెక్రటరీ జనరల్ హన్మంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎండీని కలిసి ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరి ంచినట్లు తెలిపారు. దీనిలో భాగంగా బాండ్ డబ్బులు డ్రైవర్స్‌కి ఇచ్చారని, మిగతా ఉద్యోగులకు అందరికీ వెంటనే బాండు డబ్బులు ఇవ్వాలని కోరగా రెండు మూడు రోజుల్లో అ డబ్బులు ఇస్తామని తెలియజేసినట్లు తెలిపారు. 2013 సంబంధించిన బాండ్ డబ్బులు సిక్‌లో ఉన్నవారికి ఇవ్వడం లేదని, ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి కూడా అ బాండు డబ్బులు ఇవ్వాలని ఎండీకి విజ్ఞప్తి చేయగా సిక్‌లో ఉన్న వారికి కూడా బాండు డబ్బులు ఇవ్వడానికి అంగీ కరిం చారన్నారు. అలాగే డ్యూటీలో మహాలక్ష్మి టికెట్ల విషయంలో కండక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎండీకు విన్నవి ంచగా సానుకూలంగా స్పందించారన్నారు. అనంతరం ఈడీ ఏ కృష్ణకాంత్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ పెసిడెంట్ సయ్యద్ మహమ్మద్,వైస్ చైర్మెన్ అండ్ ముఖ్య కార్య నిర్వాహకులు జక్కుల మల్లేశ్ గౌడ్,సీపీపీ బెన్ సుశీల్ పాల్గొన్నారు.

వృద్ధుడి మృతదేహం లభ్యం


మహమ్మద్ ఇక్బాల్(ఫైల్ ఫోటో)

నవతెలంగాణ-జవహర్‌నగర్

మతిస్థిమితం లేని వృద్ధుడు అదృశ్యమై మృతదేహమై కనిపించాడు. వివరాల్లోకి వెళితే జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహమ్మద్ ఇక్బాల్ (70) ఆదివారం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని, అతనికి మతిమరుపు, తరచుగా ఫిట్స్‌తో బాధపడుతున్నాడని ఆయన కూతురు సనా బేగం గురువారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం సమ యంలో కీసరలోని కుందన్ పల్లి ఎక్స్ రోడ్డులో వృద్ధుడు చనిపోయినట్టు గుర్తించి, వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. కుటుంబ సభ్యులు ధ్రువీకరించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు రిజిస్టర్ అయిన 24 గంటలు గడవకముందుకే కేసును చేదించినట్టు జవహర్ నగర్ సీఐ నాగరాజు తెలిపారు.


అనారోగ్యంతో బాధపడుతూ నాచారం ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎర్ర గుంటకు చెందిన అశోక్ తల్లిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యేతో బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ ఉన్నారు. నవతెలంగాణ-కాప్రా



సీసీ రోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ ఫేజ్-2 కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభు దాస్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మాజీ కార్పొ రేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, రాజారెడ్డి, సలీముద్దీన్, శ్రీనివాస్, వెంకటచారి, రాధాకృష్ణ, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అన్ని దానాల కన్నా మంచినీటి దానం మిన్న

- బీఆర్ఎస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఘట్కేసర్

అన్ని దానాల కన్నా మంచినీటి దానం మిన్న అని బీఆర్ఎస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి జన్మదినం సందర్భంగా యంనంపేట్ చౌరస్తాలో మల్లారెడ్డి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభిం చారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వైస్ చైర్మెన్ జన్మదిన వేడుకకు హాజరైన రాగిడి లక్ష్మారెడ్డి మాధవరెడ్డి చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి తాను సంపాదించిన దానిలో కొంత సమాజ సేవ కోసం వెచ్చించాలని కోరారు. ఎండలు తీవ్రమైన నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మెన్ డాక్టర్ భద్ర రెడ్డి, బీఆర్ఎస్ ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు రమాదేవి, అంజి గౌడ్, వెంకట్ రెడ్డి, అనురాధ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బర్ల హరిశంకర్ ముదిరాజ్, నాయకులు చిలుకూరి గోపాల్ రెడ్డి, మేకల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



అద్దంకి దయాకర్ పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కీసర

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ జన్మదినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ నాగారం మున్సిపల్ ప్రెసిడెంట్ ముప్పు శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంచాల ప్రవీణ్ కుమార్ ,పంగ సంతోష్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే శాలువతో ఆయనను ఘనంగా సన్మానించారు.



ప్రజల సౌకర్యార్థం పోచమ్మ గుడి పునర్నిర్మాణం

- కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్

నవతెలంగాణ - జవహర్ నగర్

శ్రీరామ్ నగర్ కాలనీలో ప్రజల సౌకర్యార్థం పోచమ్మ గుడిని పునర్ నిర్మిస్తున్నట్లు కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ పోచమ్మ గుడి చిన్నగా ఉండడంతో ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది. దాంతో కార్పొ రేటర్ గురువారంఆలయ కమిటీ సభ్యులతో పునర్ నిర్మాణం గురించి చర్చిం చారు. అనంతరం స్థపతిని పిలిపించి మాట్లాడారు. ఆలయ కమిటీ మెంబర్లు సాంబయ్య, ప్రతాప్ చారీ, లక్ష్మణ్, శ్రీనివాస్, సుశీల, పాల్గొన్నారు.


కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాల మహానాడు వ్యవస్థాపకుల్లో ఒకరైన అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు బంజారాహిల్స్ కేబీఆర్ పార్క్ ప్రధాన గేటు వద్ద కాంగ్రెస్ శ్రేణులు సోమాజిగూడ కార్పొరేట్ అభ్యర్థి నరికిల్ల నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నవతెలంగాణ - బంజారాహిల్స్


ఉప్పల్ నియోజకవర్గంలోని పలు వివాహ శుభకార్యాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. నవతెలంగాణ-కాప్రా

రంజాన్ మాసం..
షీ బృందాలు మరింత అప్రమత్తం

- రద్దీప్రాంతాలు, షాపింగ్ మాల్స్ వద్ద ప్రత్యేక నిఘా
- ఒకే నెలలో 66 మంది పోకిరీల అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బస్టాండ్స్, రోడ్లు, రద్దీప్రాంతాలు, చివరకు దేవాలయాలు, ర్యాలీలు, ఉత్సవాలల్లో సైతం పోకిరీలు రెచ్చిపోతున్నారు. షీ బృందాలు ప్రత్యేక నిఘా వేసినా ఆకతాయిల ఆగడాలు శృతిమించు తున్నాయి. దేవాలయానికి వచ్చే మహిళలపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. అయితే పోకిరీలకు సింహస్వప్నంగా ఉన్న షీ బృందాలు ఎప్పటికప్పుడు ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్నా ఆకతాం యిలు రెచ్చిపోతున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ అధికారులు షీ బృందాలను మరింత అప్రమత్తం చేశారు. రంజాన్ మాసంలో ప్రత్యేక నిఘా వేశాయి.

రాత్రిపూట షాపింగ్ మాల్స్...

రంజాన్ మాసం వచ్చిందంటే చాలు పాతబస్తీ కళకళలాడుతోంది. గాజుల దుకాణాలు, షాపింగ్ మాల్స్, హెూటెళ్లు ఇలా అన్నీ తెల్లారే వరకు తెరిచేవుంటాయి. తోపుడుబండ్ల నుంచి బడా వ్యాపా రుల వరకు జోరుగా వ్యాపారం కొనసాగుతుంది. ఉదయం నుంచి మరుసటి రోజు తెల్లారే వరకు పాతబస్తీ అందమైన లైట్లతో మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోంది. వేలాది మంది కుటుంబసమేతంగా కొనుగోలు చేసేందుకు పాతబస్తీకి తరలివస్తారు. దాంతో కోఠీ, సుల్తాన్‌బజార్, చార్మినార్, మదీనా, చుడీ బజార్ ఇలా పాతబస్తీలోని అన్ని ప్రాంతాలు నగర వాసులతో కిక్కిరిసి పోతోంది. ఇదే అదునుగా కొందరు ఆకతాయిలు రెచ్చిపోతారు. కొందరు పోకిరీలు అమ్మాయిలు, మహిళల వెంటబడి వేధిం పులకు చేస్తారు. మరికొందరు తాకుతూ వెళ్తుంటారు. ఇంకొందరు అసభ్యకరంగా ప్రవర్తిస్తారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న షీ బృందాలు రంజాన్ మాసంలో షాపింగ్ మాల్స్, రద్దీప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచాయి.

8మంది జైలుపాలు

రంజాన్ మాసం నేపథ్యంలో షీ బృందాలు పాతబస్తీలో ప్రత్యేక నిఘా వేశాయి. ఈ క్రమంలో 66 మంది పోకిరీలు షీ బృందాలకు చిక్కారు. 24 మందిపై పెట్టీ కేసులు నమోదు చేశారు. మిగిలిన వారిని సాక్ష్యాధారాలతో నాంపల్లి కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి పోకిరీలకు రెండు రోజుల నుంచి మూడు రోజుల వరకు జైలు శిక్షవిధించారు. 8మందికి 2 రోజులపాటు జైలు శిక్షను విధించిన న్యాయమూర్తి రూ.200 జరిమానా విధించారు. మరో ముగ్గురికి 2రోజులపాటు జైలు శిక్ష విధించి రూ.250 జరిమానా విధించారు. మరో 13 మందికి 3రోజులపాటు జైలు శిక్ష విధించిన న్యాయమూర్తి రూ.200 జరిమానా విధించారు.





నేడు ఉప్పల్ స్టేడియంలో ఓటరు అవగాహన

- మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సాంబశివ రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నేడు ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులకు, స్వీప్ ఆధ్వర్యంలో ఉప్పల్ స్టేడియం పరిసర ప్రాంతాలలో ఓటరు అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాంబశివ రావు తెలిపారు. మ్యాచ్ వీక్షించేందుకు వచ్చే సందర్శకులకు ఓటు పై అవగాహన కలిగిస్తూ ప్రతీ ఒక్కరు ఓటు వేయాలి , నా ఓటు నా దేశం కోసం. ఎన్నికల పర్వం- దేశానికి గర్వం, ప్రతి ఒక్కరూ ఓటును ఆయుధంగా మలుచుకుని అధిక సంఖ్యలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ, అరుంధతి డిపిఎం , యాదయ్య, స్వీప్ సిబ్బంది వెంకట్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

సంతోషంగా ఉంది..

- మిసెస్ ఇండియా రత్న మెహరా

నవతెలంగాణ-హైదరాబాద్



మిసెస్ ఇండియాగా ఎంపిక కావడం పట్ల రత్న మెహరా హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో తెలంగాణకు చెందిన తాను విన్నర్ గా నిలిచేందుకు వెనుక పట్టుదల ఉందని తెలిపారు. ఢిల్లీలో మిసెస్ ఇండియాగా ఎంపికైన తర్వాత హైదరాబాద్ విచ్చేసిన ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రత్న మెహరా మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులు, స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు. మహిళలు ఏదైనా సాధించేందుకు ముందుకు రావాలని మెహరా సూచించారు.

సునితా మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

- కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-కీసర

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునితా మహేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం కీసర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి కీసర మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నారాయణ, కీసర మాజీ ఎంపీపీ సుజాతలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితోపాటు కీసర,అంకిరెడ్డిపల్లి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవ్వడం ఖాయమన్నారు. కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కీసర మండల అధ్యక్షుడు కొల కష్ణ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి, జూపల్లి రవీందర్, దాడి ధర్మేందర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, మధు యాదవ్,నవీన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడానికి మందకృష్ణ కుట్రలు

- కాంగ్రెస్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్



నవతెలంగాణ-కాప్రా

సీఎం రేవంత్ రెడ్డి గురించి అవాకులు చెవాకులు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని కాంగ్రెస్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్ అన్నారు. మందకృష్ణ బీజేపీ వైపు చేరి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నారని తెలిపారు. మనువాద మతతత్వ పార్టీతో చేతులు కలపడానికి మంద కృష్ణకు సిగ్గుండాలని... దళితులను ఏ మాత్రం గౌరవించని బీజేపీతో మందకష్ణ మిలాఖత్ అయ్యాడని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రా ల్లో దళితులపైన జరుగుతున్న దాడులు మందకష్ణకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ ఇస్తున్న ప్యాకేజీ తీసుకొని మందకృష్ణ కాంగ్రెస్ పైన విషం కక్కుతున్నాడని ఆరోపించారు. దళితులకు కాంగ్రెస్ ద్రోహం చేసిందని చెప్పడానికి సిగ్గుండాలని.. స్వయంగా ఒక దళితుడే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు అన్న విషయాన్ని మంద క్రిష్ణ మాదిగ మరిచిపోయాడా అని నిలదీశారు. చిన్న రాజ్యాంగ సవరణ చేస్తే ఎస్సీ వర్గీకరణ అయ్యేదని.. మోడీ పదేండ్లలో ఎందుకు చేయలేదు..అని ప్రశ్నించారు. ఇప్పుడు వర్గీకరణకు మరో కమిటీ వేయాల్సిన అవసరం ఏముందన్నారు. మందకృష్ణను కేటీఆర్ పొగుడుతున్నాడు.. బీజేపీకి మద్దతిస్తున్నాడని... మందకృష్ణ, కేటీఆర్, కిషన్ రెడ్డి ముగ్గురు కలిసి కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నారని తెలిపారు. మాదిగ నేతలకు సముచిత స్థానం కల్పిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. మందకృష్ణ మాదిగ రెచ్చగొట్టే ప్రయత్నాలు ఆపకపోతే తగిన విధంగా బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత కాంగ్రెస్ నాయకులు తోటకూర శ్రీకాంత్, సన్ని, సతీష్, సాయిలు పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా చీరల పంపిణీ



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మోహన్ రావు కాలనీలో 200 పేద కుటుంబాలకు తమ వంతు సహాయంగా చీరలు, సేమియా ప్యాకెట్ లను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ సాదిక్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాధిక్ మాట్లాడుతూ మొహమ్మద్ చోటా కరీం సహకారంతో ప్రతీ సంవత్సరం రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్నామని, రాబోయే కాలంలో వీటితోపాటు నిత్యావసర సరుకులు ఇంకా కూడా ఇవ్వడానికి తమకు ఆ అల్లా కృప ఉండాలని కోరుకుంటూన్నామని అన్నారు. జవహర్ నగర్ ప్రజలందరికీ ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

స్వచ్ఛత పాటించేవారికి హలీం కూపన్లు అందజేత

ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలి : శానిటేషన్ అధికారి చందన



నవతెలంగాణ-ఉప్పల్

ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలి శానిటేషన్ అధికారి చందన అన్నారు. జీహెచ్ఎంసీ ఉప్పల్ పారిశుధ్య అధికారులు గురువారం ఆదర్శనగర్ బీరప్ప గడ్డ ఏరియాలో పర్యటించి ఏ ఇంటివారు బాధ్యతగా, విధిగా రోజూ స్వచ్ఛ ఆటో వారికి తమ ఇంటి నుండి చెత్తను అందిస్తున్నారో గుర్తించి వారి పిల్లలకు ప్రోత్సాహకంగా పిస్తా హౌస్ వారి హలీం కూపన్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులన్నారు. స్వచ్ఛత పైన వారి పిల్లలకు ఉన్న అవగాహన తెలుసుకొని వారిని ప్రోత్సహిస్తూ మన పరిసరాల పరిశుభ్రత పై అట్టి విషయమై తల్లిదండ్రులకు బంధువులకు స్నేహితులకు కూడా స్వచ్ఛత గురించి తెలియజేయాలన్నారు.

మన వీధి, మన పట్టణ పారిశుధ్య మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ శాంటిసన్ హెచ్ ఓ.డి. చందనా చౌహన్డి, డిప్యూటీ ఇంజినీర్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సుదర్శన్, సానిటరీ సూపర్వైజర్, ఎస్ఎఫ్ఏ శ్రీరాములు , స్వచ్ఛ ఆటో డ్రైవర్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో వార్షిక క్రీడా దినోత్సవం

నవతెలంగాణ-దుండిగల్



మైసమ్మగూడలో సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని రోజమ్మ హాల్‌లో వార్షిక క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుమతుల ప్రదాన ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపలకు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డా, పీజేవీ రత్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆటల్లో ప్రాముఖ్యతను గురించి వివరించారు.ఈ విద్యాసం వత్సరంలో విద్యార్థులు వేరువేరు రాష్ట్ర జాతీయ స్థాయిలో ఆటలు ప్రదర్శనను వివరించారు. ప్రిన్సిపాల్ డా. కె శ్రీలత మాట్లాడుతూ తమ కళాశాలలో 7 ఎకరాల సువిశాలమైన ఆట మైదానం అందుబాటులో ఉందని వీటిని ఉపయోగించుకోవాలని, క్రీడల ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని తెలిపారు. కళాశాల సెక్రటరీ టి వి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలకు చాలా మంచి అవకాశాలు ఉన్నాయని వాటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. సాయంత్రం నాలుగు తర్వాత అధ్యాపకులు, విద్యార్థులు ఆటలలో శిక్షణ పొందాలని సూచించారు. అకడమిక్ డైరెక్టర్ సరోజ రెడ్డి మాట్లాడుతూ ఆటలు మన జీవితంలో పాఠాలు నేర్పుతాయని కొన్నిసార్లు విజయాలు, అపజయాలు ఉంటాయని ఆటల్లో పాల్గొన్న విద్యార్థులను, సిబ్బందిని అభినందించారు మనం క్రీడలను ఆడడం ద్వారా పలు వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను సిబ్బందిని అభినందించారు. కొత్తగా బ్యాట్మెంటన్ కోర్టు, టేబుల్ టెన్నిస్ కోర్టు అందుబాటులోకి వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల సెక్రటరీ టివి రెడ్డి, ప్రిన్సిపాల్ డా, కె శ్రీలత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, అకడమిక్ డైరె క్టర్ సరోజ రెడ్డి, ఐ క్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్క ర్ రెడ్డి, అక్కడమిక్ డీన్ లక్ష్మీదేవి, పిఆర్ఓ రవి సుధాకర్, వివిధ విభాగధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ యూనిట్లపై చర్యలకు ఆదేశాలు..

'మినరల్ కాదు జనరల్' కథనానికి స్పందన

నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ దినపత్రికలో గురువారం ప్రచురితమైన 'మినరల్ కాదు జనరల్' కథనంపై తెలంగాణ ఆహార భద్రతా అధికారులు స్పందించారు. వాటర్ ప్లాంట్ యూనిట్లపై అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ, భూగర్భ జలల శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులతో కలిసి జవహర్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని మినరల్ వాటర్ ప్లాంట్స్‌లో తనిఖీ చేస్తామని, బీఐఎస్ అనుమతులు లేని వాటర్‌ప్లాంట్స్‌పై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వాటర్‌ప్లాంట్స్‌లో తప్పని సరిగా నిబంధనలు పాటించాలన్నారు.

నవతెలంగాణ ఎఫెక్ట్


మినరల్ కాదు జనరల్..

నవతెలంగాణ
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శుక్రవారం | ఏప్రిల్ 05, 2024 | www.navatelangana.com

ఎండి.నిజాముద్దీన్‌కు అభినందనలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గ్రేటర్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేద్దామని గ్రేటర్ కాంగ్రెస్ మైనారిటీ విభాగం వైస్ చైర్మన్ ఎండి.నిజాముద్దీన్ అన్నారు. నూతనంగా పదవి స్వీకరించిన సందర్భంగా ఆయనను గురువారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఉన్నత పదవులు పొందాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా చేయడమే లక్ష్యంగా ముందుకెళ్దాం అన్నారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు తైలం శ్రీనివాస్,ఏ. శ్రీని వాస్,గురువారెడ్డి,మొహమ్మద్ అబ్దుల్ రషీద్, మురళి చారి,కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ అజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ నగరం భిన్న సంస్కృతులకు, సంప్రదాయాలకు నిలయాలు

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హైదరాబాద్ నగరం భిన్న సంస్కృతులకు, సంప్రదాయాలకు నిలయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అన్నారు. గురువారం సాయంత్రం గాజులరామారం డివిజన్ చంద్రగిరినగర్ లో మైనారిటీ నాయకులు ఇబ్రహీం ఖాన్ అధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి లు ముఖ్య అతిథులుగా హాజరై ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా నెల రోజులపాటు ఉపవాస దీక్షలు నిర్వహిస్తూ ఆ అల్లాను కొలుస్తారని అన్నారు.ఇఫ్తార్ విందులు సోదర భావాలను పెంపొందిస్తాయన్నారు. నియోజకవర్గానికి చెందిన మైనారిటీ సోదరులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

25 ఏండ్ల యువతికి 9 గంటల పాటు శస్త్రచికిత్స

- మూడు వాల్వులు మార్చి.. ప్రాణాలు కాపాడిన వైద్యులు
- కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రి నిపుణుల ఘనత

నవతెలంగాన-సిటీబ్యూరో

మన శరీర అవయవాల్లో అన్నింటి కంటే ముఖ్యమైనది గుండె. దానికి ఏ చిన్న కష్టం వచ్చినా తట్టుకోలేము. అలాంటిది అందులో ఉండే నాలుగు ప్రధానమైన వాల్వులలో మూడింటిని మార్చాల్సిన పరిస్థితి వస్తే! అప్పుడు చికిత్స చేయడానికి అసాధారణ నైపుణ్యంతో పాటు నిబద్ధత కూడా అవసరం. 25 ఏండ్ల యువతికి ఇలాంటి సమస్యే తలెత్తినప్పుడు కొండాపూర్‌లోని కిమ్స్ ఆస్పత్రి వైద్యులు ఇలాంటి నైపుణ్యం, నిబద్ధతతో శస్త్రచికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడారు. మియాపూర్ ప్రాంతానికి చెందిన ఓ యువతికి విపరీతంగా ఆయాసం వస్తూ.. గట్టిగా నాలుగు అడుగులు కూడా వేయలేకపోయేవారు. దాంతో కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో చూపించారు. ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలన్నీ చేయగా, ఆమె గుండెలోని మూడు ప్రధాన వాల్వులు.. మైట్రల్, ట్రైకుస్పిడ్, అయోటిక్‌లలో తీవ్రంగా లీకేజి ఉందని, అది ఆమె ఆరోగ్యాన్ని తీవ్రంగా



దెబ్బతీస్తోందని గుర్తించారు. బాధిత యువతికి 16 ఏండ్ల వయసులో ఒకసారి మైట్రల్ వాల్వ్ మార్చాల్సి వచ్చింది. అప్పట్లో ఒక టిష్యూ వాల్వును అమర్చారు. దాంతోపాటు ఒక రింగు సాయంతో ట్రైకుస్పిడ్ వాల్వుకు మరమ్మతులు చేశారు. అయితే టిష్యూ వాల్వులు చాలా త్వరగా పాడైపోతాయి. దానివల్ల మరిన్ని సమస్యలు తలెత్తుతాయి. దాంతో కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలోని చీఫ్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ నిసర్గ బృందం ఈ సంక్లిష్ట సమస్యకు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించింది. మొత్తం మూడు వాల్వులు మార్చేందుకు 9 గంటల పాటు నిర్విరామంగా శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఈసారి మెకానికల్ వాల్వుల తోనే మైట్రల్, ట్రైకుస్పిడ్, అయోటిక్ వాల్వులను మార్చారు. దాంతోపాటు ఆమెకు తీవ్రంగా ఉన్న పల్మనరీ హైపర్‌టెన్షన్‌కు కూడా చికిత్స చేశారు. శస్త్రచికిత్స చేసిన రెండో రోజే ఆమె నడవడం మొదలు పెట్టారు.

ఈ సందర్భంగా డాక్టర్ నిసర్గ మాట్లాడుతూ, "కిమ్స్ ఆస్పత్రిలోని మా వైద్యబందం నైపుణ్యానికి, నిబద్ధతకు ఈ శస్త్రచికిత్స విజయమే ఒక తార్కాణం. ఇది చాలా సంక్లిష్టమైన శస్త్రచికిత్స. పైపెచ్చు యువతి వయసు చాలా తక్కువ, ఇంటి దగ్గర ఒక చిన్న బాబు కూడా ఉన్నాడు. ఆమెను సురక్షితంగా కుటుంబసభ్యులకు అప్పగించాల్సిన బహత్తర బాధ్యత మాపై ఉంది. అయితే, ఆమె చక్కగా కోలుకుని, నవ్వుతూ ఇంటికి వెళ్లడం చూస్తే మా బృందమంతా ఎంతో ఆనందించింది. ఇక భవిష్యత్తులో ఆమెకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో కోలుకోవడానికి ఈ చికిత్స ఎంతగానో ఉపయోగపడుతుంది" అని వివరించారు.

సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

- కాంగ్రెస్‌లో చేరిన రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి
- రాజకీయాల్లో యువత రాణించినప్పుడే రాష్ట్ర పురోగతి : సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ - కూకట్ పల్లి

సమాజ శ్రేయస్సు కోసం యువత ముందుకు రావాలని, రాజకీయాల్లో యువత రాణించినప్పుడే రాష్ట్ర పురోగతి లభిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన యువనేత రామకృష్ణ గౌడ్ గురువారం కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువనేత రామకష్ణ గౌడ్‌కు పార్టీ కండువా వేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కషి చేస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఆల్విన్ కాలని డివిజన్ గౌరవాధ్యక్షులు అనిల్ రెడ్డి..

రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో, చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలని డివిజన్ గౌరవాధ్యక్షులు అనిల్ రెడ్డి గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు స్వయంగా సీఎం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆల్విన్ కాలని డివిజన్ గౌరవాధ్యక్షులు అనిల్ రెడ్డి. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ఆరు గ్యారంటీల పథకాల అమలులో అన్ని వర్గాల ప్రజలకు చేరువ వుతూ, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్నందున, ప్రజా పాలనలో తాను సైతం భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ విధానాలు నచ్చాయి కాబట్టి కాంగ్రెస్‌లో చేరానని,పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని అనిల్ రెడ్డి తెలిపారు.



6 న రాజధాని పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కూకట్‌పల్లి డివిజన్ జగద్గిరిగుట్ట సమీపంలోని పాపిరెడ్డినగర్ లో గల రాజధాని పాఠశాల వార్షికోత్సవ వేడుకలు"ప్రేరణ మహోత్సవ్ 2కే 2 ఫోర్" పాపారాయుడు నగర్‌లోని అశోక గార్డెన్స్‌లో ఈనెల 6న శనివారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్టు పాఠశాల చైర్మెన్,కరస్పాండెంట్ యాద నరేంద్ర గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జబర్దస్త్ ఫేమ్ కమెడియన్ రాజమౌళి, సోషల్ మీడియా (ఎస్.ఎస్. కపుల్స్ ఇన్ ఫ్లుయెన్సర్స్) సంధ్యశ్రీకాంత్ దంపతులు హాజరవుతారని చెప్పారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.



కష్టపడి పని చేద్దాం... మల్కాజిగిరిలో బీఆర్ఎస్ జెండా ఎగురవేద్దాం.

- కారు గుర్తుపై గెలిచి పార్టీ మారిన నాయకులను విడిచిపెట్టే ప్రసక్తే లేదు
- ఎవరూ అధైర్య పడవద్దు... మీ వెంట నేను ఉంటా
- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

నవతెలంగాణ-దుండిగల్

కష్టపడి పని చేసి.. మల్కాజిగిరిలో బీఆర్ఎస్ జెండా ఎగురవేద్దామని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని బుధవారం రాత్రి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి హిల్ కౌంటీ నందు బీఆర్ఎస్ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్ అధ్వర్యంలో కార్పొరేషన్ లోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో నిర్వహించిన పార్లమెంట్ సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి కూడ బీఆర్ఎస్ ఉంటే అభివృద్ధి రెట్టింపు అవుతుందని ప్రజలకు వివరించాలన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నీటి సమస్యను తీర్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని చెప్పారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు స్థానిక సమస్యలపై కనీస అవగాహన లేదని, గతంలో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదన్నారు. కొత్తగా ఎన్నికల్లో పోటీ చేసే బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చేసేదేమీ లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రణాళిక బద్ధంగా ఇంటింటికి తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం చేసి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా కారు గుర్తుపై గెలిచి ఇతర పార్టీలోకి మారిన ప్రజా ప్రతినిధులను విడిచి పెట్టే ప్రసక్తే లేదన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కో- ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట మేయర్ పై కాంగ్రెస్ నాయకుల నుంచి ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తాయి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ అభిమాన నాయకుడు కోలనుశ్రీనివాస్ రెడ్డి పై మేయర్ భర్త అనుచిత ఆరోపణలు చేశాడంటూ నిరసన వ్యక్తం చేస్తూ మేయర్ భర్త దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీపై అవాకులు చేవాకులు మాట్లాడి అవహేళన చేసిన భూ ఆక్రమణదారుడిని పార్టీలోకి ఆహ్వానించడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల అభిమానుల మనోభావాలతో పని లేకుండా పార్టీలోకి రాకముందే మళ్లీ ఇక్కడ ఆధిపత్యం కోసం మీడియా సమావేశంలో తమ అభిమాన నాయకుని పై ఆరోపణలు చేశాడన్నారు. ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని, కష్టపడి పార్టీ కోసం పనిచేసే వారికే గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నవతెలంగాణ-దుండిగల్

సర్ సి.వి. రామన్ యంగ్ జీనియస్ అవార్డులు ప్రదానం



నవతెలంగాన-సిటీబ్యూరో

సూచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో సర్ సి.వి రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆస్కార్ అవార్డు గ్రహీత, టాలీవుడ్ గీత రచయిత గాయకుడు చంద్రబోస్, రక్షణ మంత్రికి మాజీ సైంటిఫిక్ అడ్వైజర్, సెక్రటరీ డిడి (ఆర్ అండ్ డి) అండ్ చైర్మెన్ డిఆర్ డిఓ అండ్, హెచ్ ఈ డా.జి. సతీష్ రెడ్డి, భారతదేశానికి రిపబ్లిక్ ఆఫ్ బల్గేరియా గౌరవనీయమైన అంబాసిడర్ నికోలాయ్ హ్రిస్టోవ్ యాంకోవ్ పాల్గొని అవార్డులు అందజేశారు ప్రముఖ సామాజిక సేవా సంస్థ సుచిరిండియా ఫౌండేషన్ 31వ సర్ సివి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించింది. 1500 పాఠశాలల నుండి లక్ష మంది విద్యార్థులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా, తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన 31వ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో 16 మందికి గోల్డ్ మెడల్స్, 16 మంది ర్యాంకర్స్‌కు, 396 డిస్ట్రిక్ ర్యాంకెర్స్ కి, 8 మందికి చిత్రాలయా పురస్కార్ అవార్డ్స్, 8 మందికి గురు బ్రహ్మ అవార్డ్స్, రాష్ట్రా స్థాయి మెడల్స్, జిల్లా స్థాయి ర్యాంక్స్ వచ్చిన యువ టాలెంట్ విద్యార్థులకు శ్రీ సత్యసాయి నిగమాగమంలో అవార్డులు ప్రదానం చేసినట్టు సూచిరిం డియా ఫౌండేషన్ నిర్వాహకులు లయన్ కిరణ్ తెలిపారు. తనకు 30 ఏండ్లుగా ఈ అవార్డ్స్ అందచేయడం చాలా సంతోషంగా ఉందని, తనకు స్పూర్తి అబ్దుల్ కలా మ్ అని, మనం దేశానికి ఏదో ఒక విధంగా సేవ చేయాలన్నారు

గ్రేటర్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ వైస్ చైర్మెన్‌గా నిజాముద్దీన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

గ్రేటర్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం వైస్ చైర్మెన్ గా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఎండి.నిజాముద్దీన్ నియమితులయ్యారు. ఈ మేరకు గ్రేటర్ కాంగ్రెస్ మైనారిటీ చైర్మెన్ అర్షద్ షేక్ సాహెబ్ చేతుల మీదుగా నియామక పత్రం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని, మైనార్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కషి ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు చేయలేదన్నారు. గత ప్రభుత్వాలు వారి స్వలాభాలకు మైనార్టీలను ఉపయోగించుకున్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని ఆయన పునరుద్ఘాటించారు. గ్రేటర్ కాంగ్రెస్ మైనారిటీ వైస్ చైర్మెన్ గా నియమితులైన ఎండి.నిజాముద్దీన్ మాట్లాడుతూ గత రెండున్నర దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసినందుకు తన సేవలను గుర్తించి ఈ పదవి బాధ్యతలను అప్పజెప్పారన్నారు.తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొని పోతూ పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో సైనికుడిలా పని చేస్తానని స్పష్టం చేశారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలను సన్నద్ధం చేయనున్నట్టు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తోపాటు జాతీయ మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గర్హిరాష్ట్ర మైనారిటీ ఇన్చార్జ్ ఫర్హాన్ ఆజ్మీ లతోపాటు తనకు ఈ పదవి రావడానికి సహకరించిన అధినాయకులకు,కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేస్తా

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మండువేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు తన వంతు చేయూతగా పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం గాజుల రామారం డివిజన్ పరిధి శ్రీరామ్ నగర్(ఏ) చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు ఎక్కువగా నీరుతాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ యువ నాయకులు దండే రాజు,హర్భజన్ సింగ్, రాజారెడ్డి, మహమ్మద్ అన్వర్,సంజయ్ కుమార్,తిరుపతి యాదవ్, నర్సింగ్ రావు,అమర్నాథ్,మహేందర్, ప్రకాష్,గడ్డం వెంకటేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కుమార్ యాదవ్




నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్‌కు చెందిన కుమార్ యాదవ్‌ను రాష్ట్ర పార్టీ నియమించింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా నియమితులైన కుమార్ యాదవ్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ కూడా కుమార్ యాదవ్‌కు అభినందనలు తెలిపి పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారని కుమార్ యాదవ్ అన్నారు. అలాగే రాష్ట్ర కమిటీలో అవకాశం దొరికినందుకు సంతోషమని.. ఇచ్చిన బాధ్యతను గొప్ప అవకాశంగా భావించి పార్టీ పటిష్టత కోసం రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని కుమార్ యాదవ్ అన్నారు. అలాగే అందరి సహకారంతో ముందుకు సాగడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు.

ఈటల రాజేందర్‌ను గెలిపించాలి

- బీజేపీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను మల్కాజిగిరి ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు బీజేపీ శ్రేణులను కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి ప్రధాన మంత్రి హోదాలో మోడీ తెచ్చిన సంస్కరణలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబడి పోతాయన్నారు. మరొకసారి మోడీకి అవకాశం ఇస్తే భారతదేశం ప్రపంచంలోనే అగ్రదేశంగా నిలపగల సమర్థుడని పునరుద్ఘాటించారు. మల్కాజిగిరి ప్రజలు చైతన్యంతో ఆలోచించి ఈటల రాజేందర్‌కు ఓటు వేయాలని కోరారు.గతంలో రేవంత్ రెడ్డి మల్కాజిగిరి ఎంపీ గెలిచి ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నాయకత్వంలో ఈటల ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

తుక్కుగూడ బహిరంగ సభకు భారీగా తరలిరండి

- కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఈ నెల 6న జరగనున్న తుక్కుగూడ ప్రాంతంలో రాష్ట్ర కాంగ్రెస్ తలపెట్టిన "జన జాతర" బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలను హనుమంత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ మేరకు గురువారం గాజులరామారం డివిజన్ పరిధిలో విన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ అధిష్టానానికి బహుమతి అందజేద్దామని సూచించారు. ఈ జన జాతర సభకు అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ విచ్చేసి ఎన్నికల మ్యానిఫెస్టోని విడుదల చేయనున్నారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతీ డివిజన్, మున్సిపాలిటీ,కార్పొరేషన్ల నుండి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి,ఏ బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్,బండి శ్యామ్ గౌడ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి,కాంగ్రెస్ సేవాదళ్,వివిధ డివిజన్ల కాంగ్రెస్ శ్రేణులు, మైనారిటీ విభాగం,మహిళా విభాగం,యువజన విభాగం, ఎన్.ఎస్.యు.విభాగం, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సిద్ధ గొని వెంకటేష్ గౌడ్ సోదరుడు శివ గౌడ్, సుష్మల వివాహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్కీ ఊర్మిళా రెడ్డి, డివిజన్ నాయకులు గొడుగు శ్రీనివాస్, కొంద్ర శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సాజిద్, జగన్మోహన్ రెడ్డి, కంచర్ల శేఖర్, మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. నవతెలంగాణ - చైతన్యపురి



మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలో వివిధ వివాహ శుభ కార్యాలకు హాజరై తిరిగి వెళ్తున్న సమయంలో మండల పరిధిలోని బైరగూడ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. రాచులూరు గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్ ఈ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఎమ్మెల్యే తన వాహనాన్ని ఆపి ప్రమాదం జరిగిన తీరును బాధితులను అడిగి మరి తెలుసుకున్నారు. తర్వాత బాధితుడికి నీళ్లు అందించి.. వైద్యం కోసం ఆసుపత్రికి తరలించి ఎమ్మెల్యే సబితమ్మ తన మానవత్వాన్ని చాటుకున్నారు.



నవతెలంగాణ- బడంగ్‌పేట్

రూ.50 వేలకు మించి తీసుకెళ్లొద్దు



- 37 కేసులకు సంబంధించి రూ.1,01,49,370 విడుదల

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఆధారాలు లేకుండా రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ఇప్పటి వరకు 40 కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. రూ.50వేలకు మించి ఆధారాలు లేని రూ.1,63,78,370లను జీడీసీకీ సిఫార్సు చేయగా అందులో, 37 కేసులకు సంబంధించి పూర్తి ఆధారాలు పరిశీలించి రూ.1,01,49,370లను విడుదల చేసినట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో రూ. 50 వేలకు మించి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్నా రవాణా చేస్తున్న నగదు రూ.1,63,78,370లను 40 మంది వ్యక్తుల నుంచి వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీజ్ చేయగా అందులో ఇప్పటివరకు జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సరియైన ఆధారాలు సమర్పించిన 37 మందికి రూ.1,01,49,370 నగదు విడుదల చేసినట్టు తెలిపారు. సీజ్ చేసిన నగదులో రూ.10లక్షలకు మించి పట్టుబడిన రూ.59,29,000 నగదుకు సంబంధించి రెండు కేసులను ఆదాయ పన్ను శాఖకు రెఫర్ చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఒక కేసులో సీజ్ చేసిన 3 లక్షల రూపాయలు సరైన ఆధారాలు సమర్పించనందున విడుదల కాలేదని, సంబంధిత వ్యక్తులు సరైన ఆధారాలు సమర్పించి డబ్బు విడుదల చేసుకోవాలని సూచించినట్టు తెలిపారు. ఏమైనా సందేహాలుంటే జిల్లా గ్రీవెన్స్ కమిటీ చైర్మెన్ 9618888110, కమిటీ కన్వీనర్ మొబైల్ నంబర్ 9177872240లలో సంప్రదించాలని సూచించారు. నగదు సీజ్ అయితే పూర్తి ఆధారాలతో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కమిటీ పరిశీలించి సరైన ఆధారాలు ఉన్నట్టయితే సీజ్ చేసిన నగదును విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

'వేసవిలో తరగతులు నిర్వహిస్తున్న
కళాశాలలపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ - చైతన్యపురి

వేసవి సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.శివ కుమార్, జి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ శ్రీ చైతన్య, నారాయణ, కార్పొరేట్ ఇతర ప్రైవేట్ కళాశాలలో మొదటి సంవత్సరం పూర్తైన విద్యార్థులకు ఇంటర్ రెండో సంవత్సరం తరగతులు బోధిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు గత వారం వేసవి సెలవులు ప్రకటించిందన్నారు. కానీ జిల్లాలోని ప్రధానంగా మాదాపూర్ అయ్యప్ప సొసైటీ, ఎల్బీనగర్, దిల్‌సుఖ్ నగర్, హయత్‌నగర్, మెట్టు, ఆదిభట్ల, నారాయణ, శ్రీ చైతన్య, వశిష్ట, ఎస్ఆర్, రీజనెన్స్, ఆకాశ్, నానో, వంటి కార్పొరేట్ కళాశాలలతో పాటు మిగతా జూనియర్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా వేసవి తరగతులను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తరగతుల పేరిట ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. రోజు రోజుకూ వేసవి తాపం తీవ్రతరమవుతున్న అవేవీ పట్టించుకోకుండా విద్యార్థులను ప్రతి రోజు కళాశాలకు రావాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలలో ఇంటర్ రెండవ సంవత్సరం తరగతులు బోధిస్తూ తరగతులకు హాజరు కాకపోతే టీసీలు ఇస్తామని విద్యార్థులను మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్ల పేరుతో పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇలాంటి కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వంశీవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులు సర్దుబాటుతో గమ్యాన్ని చేరాలి

- మిథాని డిపో మేనేజర్ ఆంజనేయులు

నవతెలంగాణ - సంతోష్‌నగర్

బస్సు ఎక్కే సమయంలో ప్రయాణికులు సర్దుబాటు చేసుకొని తమ తమ గమ్యాలను చేరుకోవాలని మిథాని డిపో మేనేజర్ ఆంజనేయులు సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు సర్దుబాటు చేసుకుంటూ ఒకరినొకరు నెమ్మదిగా బస్సు ఎక్కుతూ తమ గమ్యాన్ని చేరాలని కోరారు. ఎండాకాలం పలు బస్ స్టాప్‌లలో బస్ షెల్టర్స్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట డిపో సూపర్వైజర్ స్వామి గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీక

- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ - సంతోష్‌నగర్

రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీక అని మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గురువారం నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని అస్మాన్‌ఘడ్ సైదాబాద్ గాంధీనగర్ పలు కాలనీలల్లో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత కఠిన నియమ నిబంధనలతో రంజాన్ జరుపుకోవడం అభినందనీయమన్నారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షతో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేయడం రంజాన్ మాసం గొప్పదనం అన్నారు. అనంతరం ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మలక్ పేట్ నియోజకవర్గం కార్పొరేటర్లు, ముస్లిం సోదరులు, స్థానిక నాయకులు, స్థానిక వార్డు మెంబర్ నరసింహ, సైదాబాద్ పరిధిలోని జామా మసీద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఎంఐఎం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ - తుర్కయంజాల

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మించ తలపెట్టిన అయ్యప్ప స్వామి వారి దేవస్థానానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య రూ.2,00,116(రెండు లక్షల నూట పదహారు రూపాయలు)లను విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ త్రిదండి అస్త్రాక్షరి సంపత్ కుమార రామానుజ జీయర్, కళ్యాణా వెంకటేశ్వర్ల పండితులు, హనుమాన్ దీక్షితుల చేతుల మీదుగా ఆ విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ - సంతోష్‌నగర్

కంచన్బాగ్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సైదాబాద్ కుర్మగూడకు చెందిన టి.సాయిప్రకాష్(32) అనారోగ్యంతో మృతి చెందారు. చికిత్స నిమిత్తం సాయిప్రకాష్ ఈ నెల 1న నాంపల్లిలోని కేర్ ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సాయిప్రకాష్ మృతి చెందడంతో మృతుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా అంత్యక్రియల కోసం ఇన్‌స్పెక్టర్ శేఖర్ రెడ్డి 20వేల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం సిటీ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ రెడ్డి తదితరులు మృతుని కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న
విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- భారత్ జాగృతి విద్యార్థి నాయకుడు మునుకుంట్ల నవీన్ గౌడ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత్ జాగృతి విద్యార్థి నాయకుడు మునుకుంట్ల నవీన్ గౌడ్ కోరారు. గురువారం తెలంగాణ ఇంటర్ బోర్డ్ సెక్రటరీ శృతి ఓజాను ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇంటర్ బోర్డ్ ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి అయిన విద్యార్థులకు మార్చి 31 నుంచి మే 31 వరకు వేసవి సెలవులు ఇస్తున్నట్టు ప్రకటించిందన్నారు. అయితే ఇంటర్ బోర్డు ప్రకటనకు విరుద్ధంగా నారాయణ శ్రీ చైతన్య విద్యాసంస్థలు పదో తరగతి పూర్తయిన విద్యార్థులకు ఎగ్జామ్స్ పూర్తయిన ఐదు రోజులకు ఆ నెల 4 నుంచి బ్రిడ్జ్ కోర్సుల పేరుతో తరగతులు నిర్వహిస్తామని ప్రముఖ దినపత్రికలో బహిరంగంగా పేపర్ యాడ్ ఇచ్చారన్నారు. దీని ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతారన్నారు. అలాగే విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను పుస్తకాలు తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇలాంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు స్పందించిన ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ.. ఆ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన తొమ్మిది మంది బీఆర్ఎస్ నాయకులు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీలో చేరిన వారిలో జల్‌పల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఫర్హానాజ్, సయ్యద్ యూసుఫ్ పటేల్, జల్‌పల్లి మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ ఇక్బాల్ బిన్ ఖలీఫా, కొండల్ యాదవ్, సౌద్ అవల్గి, మజార్ అలీ, భాషమ్మ శ్రవణ్, షంషుద్దీన్, తుక్కుగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, సరూర్‌నగర్ మాజీ జడ్పీటీసీ జిల్లేల నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



నగరంలో 4.4కిలోల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో గంజాయిని సరఫరా చేస్తున్న ముఠాను వెస్టుజోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు రూ.1,10,000 విలువగల 4.4కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపిన వివరాల మేరకు బోరబండకు చెందిన అనిల్ కుమార్ గుప్తా, హెచ్.మోషన్ ఖాన్, పర్వేజ్ ఖాన్‌లు ఒక ముఠాగా ఏర్పడ్డారు. సులువుగా డబ్బులు సంపాదించాలని గంజాయిని సరఫరా చేస్తున్నారు. ఓడిస్సా నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేస్తున్న నిందితులు నగరంలో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు ఇన్‌స్పెక్టర్ జంగయ్య ప్రత్యేక నిఘా వేశారు. ఎస్ఐలు అరవింద్ గౌడ్, నవీన్ తదితరులతో కలిసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధితోనే దేశం అభివృద్ధి

- కొండా సంగీతా రెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

నేటి సమాజంలో మహిళల ఆర్థికాభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని కొండ సంగీతారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 31వ డివిజన్ బాలాజీ నగర్ కాలనీలో ఉన్న కమ్యూనిటీ భవనంలో మహిళలతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీతా రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే కొండ విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాల్లోకి వస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.

తన భర్త, చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నట్టు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళా సాధికారత, సమగ్రాభివృద్ధికి పాటుపడుతోందన్నారు. ప్రధాన మంత్రి మహిళల ఆర్థికాభ్యుద్ధి కోసం విశ్వకర్మ, ముద్రా లోన్స్‌ను మహిళల ఇచ్చి తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహిస్తోందని కొనియాడారు. మహిళలు విద్య, వైద్య, సామాజిక, ఆర్థిక, రాజకీయాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో భాగం కావాలని సంగీతారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు శ్రావణ్ కుమార్, రాజ్ కుమార్, కార్పొరేషన్ మహిళా ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి, కావ్య, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





బిజినెస్

రూ.కోటి పైన ఇళ్లకే డిమాండ్

- 40 శాతం అమ్మకాలు వాటివే
- ప్రధాన నగరాల్లో తీరు
- టాప్3లో హైదరాబాద్
- నైట్‌ఫ్రాంక్ రిపోర్ట్



హైదరాబాద్ : దేశంలో నివాస అమ్మకాల్లో కొత్త ట్రెండ్ మొదలయ్యింది. రూ.కోటి పైబడిన ఇళ్లకు అనుహ్యంగా డిమాండ్ పెరిగింది. ప్రస్తుత ఏడాది మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో దేశంలోని బెంగళూరు, ఎన్‌సిఆర్, హైదరాబాద్, ముంబయి, పూణె, చెన్నయ్, అహ్మదాబాద్, కోల్‌కత్తా తదితర ఎనిమిది పలు ప్రధాన నగరాల్లోని అమ్మకాలు, కొనుగోళ్లను రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ విశ్లేషణ చేసింది. గత మూడు నెలల్లో జరిగిన మొత్తం గృహాల అమ్మకాల్లో రూ.1 కోటి పైగా విలువ చేసినవే 40 శాతం వాటా కలిగి ఉన్నాయి. ఇందులో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది. కోటి రూపాయలకు పైగా విలువ కలిగిన ఇళ్ల అమ్మకాల్లో ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు దేశంలో రూ.50 లక్షల్లోపు నివాస అమ్మకాలు తగ్గాయి. మరోవైపు రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి మధ్య ధర కలిగిన ఇళ్ల అమ్మకాలు 5 శాతం తగ్గి 28,424 యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. గతేడాది 38 శాతంగా ఉన్న వీటి అమ్మకాలు 33 శాతానికి తగ్గాయి.

రూ.కోటికి పైగా ధర కలిగిన ఇళ్ల అమ్మకాలు 2023 తొలి త్రైమాసికం (క్యూ1)లో 29 శాతం, క్యూ2లో 31 శాతం, క్యూ3లో 35 శాతం, క్యూ4లో 39 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయని నైట్‌ఫ్రాంక్ తెలిపింది. 2024 మార్చి త్రైమాసికంలో దేశంలోని ఆయా ప్రధాన నగరాల్లో మొత్తంగా 9 శాతం వృద్ధితో 86,345 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గతేడాది ఇదే కాలంలో 79,126 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. గడిచిన త్రైమాసికంలో రెండో సారి అత్యధిక అమ్మకాలు చోటు చేసుకున్నాయి. మొత్తం విక్రయాల్లో కోటికి పైగా ధర కలిగిన 34,895 నివాసాలు అమ్ముడయ్యాయని.. సంఖ్యాపరంగా గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 51 శాతం పెరిగాయని నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బాలాజీ తెలిపారు. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన మార్చి త్రైమాసికంలో నివాసాలు, ఆఫీసు స్పేస్ అమ్మకాల్లో కీలక వృద్ధి చోటు చేసుకుందన్నారు. హైదరాబాద్ నివాస అమ్మకాలు 15 శాతం పెరిగి 9,550 యూనిట్లుగా నమోదయ్యాయి. 2023 ఇదే మార్చి త్రైమాసికంలో 8,300 యూనిట్ల విక్రయాలు జరిగాయి.

వర్జిన్ అట్లాంటిక్ నూతన సేవలు

నవతెలంగాణ - హైదరాబాద్

బెంగళూరుకు తన నూతన రోజువారీ సేవలను ఈ వారం ప్రారంభించి, భారతదేశం పట్ల తాము నిరంతరం నిబద్ధతను కలిగి ఉన్నామని వర్జిన్ అట్లాంటిక్ పేర్కొంది. ఎయిర్‌లైన్ ముంబయికి రెండవ రోజువారీ విమానాన్ని అక్టోబర్ 2024 నుంచి ప్రారంభిస్తున్నామని వెల్లడించింది. ముంబయికి అందుబాటులోకి తీసుకు వచ్చే కొత్త విమానం సేవలతో భారతదేశానికి ఎయిర్‌లైన్ తీసుకువచ్చే ఐదవ రోజువారీ సేవ కానుంది. వర్జిన్ అట్లాంటిక్ 2025 నుంచి భారత్‌కు ఒక మిలియన్ సీట్లను అందుబాటులోకి తీసుకురానుంది. ఇది 2019 నుంచి 350% సామర్థ్యాన్ని వృద్ధి చేసుకుంటూ వస్తోంది. ఇది విమానయాన సంస్థకు కీలకమైన వ్యూహాత్మక మార్కెట్‌గా భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేస్తుండగా, యునైటెడ్ స్టేట్స్ వెలుపల తన అతిపెద్ద వృద్ధి ప్రాంతాన్ని సూచిస్తుంది. కస్టమర్ ఫ్లైయింగ్‌తో పాటు, ఫ్యాషన్, ఫార్మాస్యూటికల్స్ మరియు టెక్ రంగాల నుంచి వస్తువుల తరలింపుకు మద్దతు ఇచ్చే అదనపు సామర్థ్యంతో కార్గో కార్యకలాపాలకు ఈ వృద్ధి భారీ ప్రోత్సాహాన్ని అందిస్తోంది.

నెలవారి చెల్లింపులతోనూ వైద్య బీమా

- స్టార్ హెల్త్‌తో ఫోన్‌పే జట్టు

నవతెలంగాణ - హైదరాబాద్

నెలవారి చెల్లింపు ఆప్షన్లతోనూ వైద్య బీమాను పొందవచ్చని ఫోన్‌పే తెలిపింది. ఇందుకోసం తాము స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్స్యూరెన్స్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. యుపిఐ ఆటోపే ద్వారా తమ వినియోగదారులకు నెలవారీ, వార్షిక చెల్లింపు పద్దతిలో రూ.1 కోటి వరకు బీమా అందించడానికి ఈ ఒప్పందం చేసుకున్నామని ఫోన్‌పే ఇన్సూరెన్స్ సిఇఒ విశాల్ గుప్తా తెలిపారు.

అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ - ప్రారంభ్ 2కె24

నవతెలంగాణ - హైదరాబాద్



అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ సగర్వంగా ప్రారంభ్ 2కె24ని మొదటిసారిగా నిర్వహించింది. సికింద్రాబాద్ బ్రాంచ్లో డిగ్రీ వర్టికల్లో జరిగిన ఈ ఇంట్రా-కాలేజియేట్ ఫెస్ట్ (మొదటి ఎడిషన్) కార్యక్రమం విద్యార్థుల నైపుణ్యాలు, ప్రతిభను పెంపొందించడానికి దోహదపడ్డాయి. ప్రిన్సిపాల్ డా.శ్రీకాంతలహరి సాగి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ అవినాష్ బ్రహ్మదేవర, డీన్ డాక్టర్ సుశీల కందూరి, ఇతర ప్రముఖులు, పాల్గొన్నారు. ఈ ఈవెంట్లో పోటీలు, అద్భుతమైన సరదా కార్యకలాపాలు, కొన్ని రుచికరమైన ఆహారాలతో విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నాయి. ప్రారంభ్ 2కె24 వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులను ఎంతో ఆహ్లాదపరిచింది. ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రారంభ్ 2కె24, 5 రకాల కళా ప్రక్రియలు కలిగి జంట-నగరాలలో అత్యుత్తమమైనవిగా ఉన్న 25 కంటే ఎక్కువ ఈవెంట్లు నిర్వహించారు. స్టార్టప్, డిబేట్, స్టోరీ రైటింగ్, కొలేజ్ మేకింగ్, స్లోగన్ రైటింగ్, ఫేస్ పెయింటింగ్, హస్తకళలు, మార్కెటింగ్, సెల్లింగ్ వంటి అధికారిక కార్యక్రమాల ద్వారా హైదరాబాద్, చుట్టుపక్కల ఉన్న ఇంటర్మీడి యట్ మరియు డిగ్రీ కళాశాలల నుండి వచ్చిన ఔత్సాహికులు తమ సృజనా త్మకత మరియు ప్రతిభను వెలికితీసేందుకు ప్రారంభ్ 2కె24 ఒక వేదికగా నిలిచింది.

హైదరాబాద్‌లో పిఎస్ఆర్ టెక్ సెంటర్ ఏర్పాటు



- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ : ఆధునిక టెక్నాలజీ యుగంలో వినూత్న సాంకేతికతకు పేరొందిన చెందిన పిఎస్ఆర్ టెక్ హబ్ నగరంలో తన గ్లోబల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన దీనిని గురువారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంచనంగా ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్‌లకు మరింత మెరుగైన సేవలు అందించడం, మరింత సమర్థవంతంగా పని చేయడం తద్వారా మెరుగైన పరిష్కారాలను అందించడంలో ఈ గ్లోబల్ డెలివరీ సెంటర్ దోహద పడుతుందని పిఎస్ఆర్ టెక్ హబ్ చైర్మన్, ఎండి పుల్లూరి శ్రీరంగారావు తెలిపారు.ఇటీవల రైటిఫై సొల్యూషన్స్, ఐడెన్సిస్ టెక్నాలజీస్ అనే మరో రెండు కంపెనీలను కొనుగోలు చేయడం పిఎస్ఆర్ టెక్ హబ్‌ను మరింత పటిష్టం చేసిందని పిఎస్ఆర్ టెక్ హబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ తెలిపారు.

రాపిడో 100 కోట్ల రైడ్‌లు

హైదరాబాద్ : క్యాబ్ సేవల సంస్థ 100 కోట్ల రైడ్ మైలురాయిని చేరినట్లు ప్రకటించింది. 120 నగరాల్లో ఈ ఘనతను సాధించామని రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి పేర్కొన్నారు. తమ ఆటో, క్యాబ్, బైక్‌ల 1.4 కోట్ల మంది కెప్టెన్‌లు సుమారు 9 కోట్ల మందిని వారి గమ్యస్థానాలకు చేర్చారన్నారు. రాపిడో ఆదాయంలో ఎక్కువ భాగం నేరుగా కష్టపడి పని చేసే కెప్టెన్ల జేబుల్లోకి వెళ్లేలా చేస్తుందన్నారు.

ఆ అడ్డంకులనూ తొలగించండి

- మార్కెట్లపై నియంత్రణ ఎత్తేయాలి : ప్రపంచబ్యాంకు ఆదేశాలు
- ఉద్యోగ కల్పనలో భారత్ విఫలమైందని వ్యాఖ్య

న్యూఢిల్లీ : కార్పొరేట్ సంస్థల వ్యాపార విస్తరణకు మిగిలి ఉన్న అడ్డంకులను కూడా తొలగించాలని ప్రపంచబ్యాంకు పేర్కొంది. ఈ మేరకు భారత్‌తో పాటు దక్షిణాసియా దేశాలకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేసింది. 'సుస్థిరాభివృద్ధి కోసం ఉద్యోగాల సృష్టి' పేరుతో తాజాగా విడుదల చేసిన దక్షిణాసియా దేశాల ద్వైవార్షిక నివేదికలో ఈ అంశాలను పేర్కొంది. కార్మిక ఉత్పాదకతను పెంచుకోవడానికి అంటూ చేసిన ఈ సూచనల్లో భారతదేశంతో పాటు దక్షిణాసియా దేశాల్లో వ్యాపారాల వృద్ధికి ఇంకా కొన్ని అడ్డంకులు ఉన్నాయని వాటిని పూర్తిగా తెరవాలని పేర్కొంది. అంతర్జాతీయ వాణిజ్యాన్ని మరింత విస్తృతం చేయాలని, కార్మిక మార్కెట్‌లకు ఉన్న పరిమితులను ఎత్తివేయాలని, ఈ దిశలో అవసరమైన మానవవనరులను మరింతగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది. 2000 సంవత్సరం నుండి ఈ దేశాల్లో కార్మిక మార్కెట్లు క్షీణిస్తున్నాయని నివేదికలో పేర్కొంది. ఉపాధి రంగం పెరగుదల కూడా తగ్గుతోందని, దానిలో మహిళల వాటా చాలా తక్కువగా ఉంటోందని తెలిపింది. మరోవైపు అత్యధికులు వ్యవసాయ రంగంపైనే జీవనోపాధికోసం ఆధారపడుతున్నారని, వ్యవసాయేతర రంగాల్లో ఉద్యోగాలు,ఉపాధి కల్పన తక్కువగా ఉంటోందని నివేదికలో పేర్కొన్నారు. ఈ లక్షణాలతో మిగిలిన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే దక్షిణాసియా దేశాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయని నివేదిక తెలిపింది.



సంస్కరణలు చేపట్టని పక్షంలో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఆవతరించాలన్న లక్ష్యాన్ని భారత్ సాధించలేదని ప్రపంచబ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్త (దక్షిణాసియా) ఫ్రాన్‌జిస్కా ఆన్‌సర్గ్ తెలిపారు. దీనిని సాధించాలంటే మార్కెట్లపై నియంత్రణ ఎత్తివేయాలని చెప్పారు. ఆసియా దేశాలలో వ్యవసాయ కమతాలు చాలా చిన్న సైజులో ఉన్నాయని, అందువల్ల వ్యవసాయ రంగం ఎక్కువ ఉద్యోగాలను సృష్టించలేదని ఆమె అన్నారు. వ్యవసాయంపై ఆధారపడి ఉన్నవారిని ఇతర రంగాలకు మరల్చాల్సిఉందని చెప్పారు. మార్కెట్ల మీద నియంత్రణలు ఎత్తి వేయడం వ్యవసాయేతర రంగాల అభివృద్ధికి దోహదపడుతుందని, అప్పుడు కొత్త ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు.

దక్షిణాసియా ఆర్థిక వ్యవస్థ రాబోయే రెండు సంవత్సరాలలో మరే ఇతర ప్రాంతం సాధించని వృద్ధిని సొంతం చేసుకుంటుందని ప్రపంచబ్యాంక్ అంచనా వేసింది. అయితే దాని ఉపాధి నిష్పత్తి మాత్రం తగ్గుతోందని తెలిపింది. అంటే దీనర్థం ఆయా దేశాలు అవసరమైన ఉపాధి అవకాశాలను కల్పించలేకపోతున్నాయన్న మాట. దక్షిణాసియా ప్రాంతం ఈ సంవత్సరం 6 శాతం, వచ్చే సంవత్సరం 6.1 శాతం ఉత్పాదక వృద్ధి సాధిస్తుందని అంచనా. దక్షిణాసియాలో ఉపాధి నిష్పత్తి గత సంవత్సరం 59 శాతంగా ఉంది. ఇతర వర్ధమాన దేశాలలో అది 70 శాతంగా ఉండడం గమనార్హం. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ నివేదిక ప్రకారం గత సంవత్సరం మన దేశంలో యువతలో నిరుద్యోగ రేటు 45.4 శాతంగా ఉంది.

2010 ప్రాంతంలో ఇతర వర్ధమాన దేశాలతో పోలిస్తే భారత్‌లో ఉద్యోగ వృద్ధి బాగా తక్కువగా ఉన్నదని ఆ నివేదిక తెలిపింది. 2000-2022 మధ్యకాలంలో దేశంలో ఉపాధి నిష్పత్తి నేపాల్ మినహా ఇతర దక్షిణాసియా దేశాల కంటే బాగా వెనుకబడిందని చెప్పింది. ఉపాధి నిష్పత్తి అంటే ఏదైనా ఒక దేశంలో పనిచేసే వయసున్న ప్రజల సంఖ్యతో ప్రస్తుతం పనిచేస్తున్న వారిని పోల్చడం. మొత్తంమీద 2000-2023 మధ్య ఉపాధి వృద్ధి పనిచేసే వయసున్న ప్రజల సగటు వృద్ధి కంటే బాగా తక్కువగా ఉంది.

దక్షిణాసియా ప్రాంతంలో మాత్రమే గత రెండు దశాబ్దాలుగా పనిచేసే వయసున్న పురుషుల వాటా పడిపోతోందని ప్రపంచబ్యాంక్ హెచ్చరించింది. భారత్ సహా పలు దక్షిణాసియా దేశాలలో మహిళల ఉపాధి రేటు 40 శాతం కంటే తక్కువగా ఉన్నదని, ఇది ప్రపంచంలోనే అతి తక్కువ రేటని ఎత్తిచూపింది. భారత్‌లో ఆర్థికాభివృద్ధి వేగవంతంగా జరుగుతున్నప్పటికీ సరిపడినంత పని చూపించలేకపోతోందని, నిరుద్యోగం అనేది అక్కడ పెద్ద సమస్యగా తయారైందని తెలిపింది.

అంతర్జాతీయ కార్మిక సంస్థ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా 'భారత్‌లో ఉపాధి'పై మార్చిలో ఓ నివేదికను విడుదల చేశాయి. భారత్‌లోని మొత్తం నిరుద్యోగ జనాభాలో నిరుద్యోగ యువత 82.9 శాతం ఉన్నారని ఆ నివేదిక తెలిపింది. సెకండరీ స్థాయి విద్య లేదా ఉన్నత విద్య అభ్యసించిన యువతలో నిరుద్యోగం పెరుగుతోందని వివరించింది. భారత్‌లో 2050 నాటికి మొత్తం జనాభాలో వృద్ధుల సంఖ్య 20 శాతానికి పెరుగుతుందని ఐక్యరాజ్యసమితి గత సంవత్సరం సెప్టెంబరులో తెలియజేసింది. ఈ నేపథ్యంలో నిరుద్యోగ సమస్య పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, యువతలో నైపుణ్యాన్ని పెంచాలని, వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని నిపుణులు సూచిస్తున్నారు.

'స్కిల్' కేసులో చంద్రబాబుపై ఏసీబీ చార్జిషీట్



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంటు కేసులో ఎసిబి అధికారులు గురువారం విజయవాడ ఎసిబి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి కె అచ్చెన్నాయుడు, గంటా సుబ్బారావు తదితర పేర్లను ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. స్కిల్ డెవలప్‌మెంటు కోసం కేటాయించిన నిధులను చంద్రబాబు పక్కదారి పట్టించేందుకు కుట్రపన్నారని ఆ ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. స్కిల్ సెంటర్ల ఏర్పాటు చేయటానికి సిమెన్స్, డిజైన్ టెక్‌లకు రూ.371 కోట్ల గ్రాంటును ఎపి ప్రభుత్వం ఇస్తున్నట్లు అచ్చెన్నాయుడు, చంద్రబాబు అవగాహన ఒప్పందానికి ఆమోదం తెలిపి, ఆ డబ్బులో ఎక్కువ సొమ్మును వీరిరువురూ స్వాహా చేశారని ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. జిఒఎంఎస్ నెంబరు 4కు విరుద్ధంగా నగదును విడుదల చేయాలని చంద్రబాబు ఆదేశించారని ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఛార్జిషీట్‌కు సంబంధించిన నిర్ధారణ కాపీలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సమర్పించామని, ఈ కేసులో ఎఫ్‌ఐఆర్ రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు కూడా నిరాకరించిందని ఆ ఛార్జిషీట్‌లో ఎసిబి పేర్కొంది.

మంత్రి జోగి రమేష్‌కు ఇసి నోటీసు

అమరావతి : పింఛన్ల పంపిణీకి సంబంధించి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గానూ 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలంటూ గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, వైసిపి జనరల్ సెక్రటరీ లేళ్ల అప్పిరెడ్డికి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబును జోగి రమేష్ కించపరిచేలా మాట్లాడటమే కాకుండా, చంద్రబాబు వల్లే పింఛన్లు ఆగాయంటూ ప్రచారం చేయాలంటూ వలంటీర్లకు జోగి రమేష్ చెబుతున్న వీడియోను టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపారు. దీనిపై ఫిర్యాదు కూడా చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించిన జోగి రమేష్‌ను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేయాలంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

టెన్షన్ వాతావరణంలోనే మేఘాలయ

- నిందితులను విడిచిపెట్టాలంటూ కేఎస్‌యూ ఆందోళనలు
- కొన్ని రోజుల క్రితమే సీఏఏ నిరసనల్లో ఇద్దరు హత్య
- కేఎస్‌యూకి చెందినవారే కారణమని ఇద్దరు సభ్యుల అరెస్టు



న్యూఢిల్లీ : ఈశాన్యరాష్ట్రం మేఘాలయలో ఉద్రిక్తతత నెలకొన్నది. వివాదాస్ప పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) వ్యతిరేక నిరసనల్లో కొన్ని రోజుల క్రితం ఇద్దరు హత్యకు గురికావటం అక్కడ తీవ్ర అలజడికి కారణమైన విషయం విదితమే. అనంతరం అక్కడ హింసాత్మక వాతావరణం అలాగే కొనసాగుతున్నది. బంగ్లాదేశ్‌తో సరిహద్దుకు దగ్గరగా ఉన్న మేఘాలయలోని ఒక గ్రామంలో జరిగిన ఈ ఘటనలో సుజిత్ దత్తా (35), ఎసన్ సింగ్ (24)లు మరణించారు. ఈ హత్యలను ఖాసీ స్టూడెంట్స్ యూనియన్ (కేఎస్‌యూ) సభ్యులు చేశారన్న ఆరోపణలతో ఇద్దరు నిందితులు షాన్బోర్లాంగ్ షాతి (26), మెసదప్బోర్ స్కెంబిల్ (26)లను పోలీసులు అరెస్టు చేశారు. వీరు కేఎస్‌యూ సభ్యులు. కాగా, కోర్టు వారికి ఏడు రోజుల పోలీసు కస్టడీని విధించింది.

నిందితులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ వెలుపల కేఎస్‌యూ సభ్యులు గుమిగూడటంతో సోహ్రా పట్టణంలో ఉద్రిక్తత పెరిగింది. కేఎస్‌యూ సీఏఏకు వ్యతిరేకంగా నిరసన చేపట్టిన కొన్ని గంటల తర్వాతే సుజిత్, ఈసాన్ లు హత్యకు గురి కావటం పలు అనుమానాలకు తావిస్తున్నదని కేఎస్‌యూ సభ్యులు అంటున్నారు. కాగా, కేఎస్‌యూ సీఏఏను వ్యతిరేకిస్తున్నది. దానికి బదులుగా ఇన్నర్ లైన్ పర్మిట్ (ఐఎల్‌పీ)కు డిమాండ్ చేస్తున్నది.

ఇచమతి బంగ్లాదేశ్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న తూర్పు ఖాసీ హిల్స్‌లోని ఒక గ్రామం. సరిహద్దు గ్రామాలు సాంప్రదాయ "దోర్బార్ ష్నోంగ్" కింద, కొన్ని ఖాసీ హిల్స్ అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ క్రింద స్థానిక ఆచార చట్టం ప్రకారం నడుస్తుంటాయి. సీఏఏ వ్యతిరేక సమావేశానికి, హత్యలకు మధ్య ఉన్న సంబంధం, దర్యాప్తు గురించి పోలీసులు పెదవి విప్పినప్పటికీ.. హత్య ఘటనల నుంచి జాతి ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి. ఎంతగా అంటే రెండు వైపులా సంయమనం పాటించాలని ఉప ముఖ్యమంత్రి ప్రిస్టోన్ టైన్‌సాంగ్ పిలుపునిచ్చారు.

ఉగాది, రంజాన్‌కు టెన్త్ మూల్యాంకనం కేంద్రాలకు సెలవు

- 13 వరకు కొనసాగుతుంది
- ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి వార్షిక పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం (స్పాట్ వాల్యుయేషన్) ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభమైంది. ఈనెల తొమ్మిదిన ఉగాది, 11న రంజాన్ పండుగల సందర్భంగా మూల్యాంకనం కేంద్రాలకు రెండురోజులపాటు సెలవు ప్రకటించామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షలు గతనెల 18 నుంచి ప్రారంభమై ఈనెల రెండో తేదీన ముగిసిన విషయం తెలిసిందే. బుధవారం నుంచి ఈనెల 13వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 18 జిల్లాల్లో 19 మూల్యాంకన కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. హైదరాబాద్‌లో రెండు స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలున్నాయని పేర్కొన్నారు. ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో ఆ రెండు రోజులు సెలవు ప్రకటించాలంటూ పలు ఉపాధ్యాయ సంఘాలు విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే.

7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

- హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోండి
- అదనపు సంచాలకులు శ్రీనివాసాచారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2024-25 విద్యాసంవత్సరంలో ఆరో తరగతిలో మొత్తం సీట్లతోపాటు ఏడు నుంచి పదో తరగతి ప్రవేశాలకు సంబంధించి ఖాళీ సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో ఈనెల ఏడో తేదీన ప్రవేశ పరీక్ష జరగనుంది. అదేరోజు ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరో తరగతి, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏడు నుంచి పదో తరగతికి దరఖాస్తు చేసిన అభ్యర్థులకు పరీక్ష నిర్వహిస్తామని మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 62,983 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. వారిలో ఇప్పటి వరకు 33,805 మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. మిగిలిన అభ్యర్థులు "elanganams.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా వెంటనే హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

విద్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ అంధకారం

- డాక్టర్ పరికపండ్ల అశోక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



బాలల విద్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు అంధకారంలో మునిగిపోతాయని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆందోళన వ్యక్తం చేశారు. యునిసెఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తార్నాకలో రాష్ట్రంలో బాలల సమస్యలపై నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అలయెన్స్ ఫర్ చైల్డ్ రైట్స్ అధినేత దరిపల్లి బాలచంద్రం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పూర్తి కాలం పని చేసే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఎం.వీ.ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్య విషయంలో దేశంలోని రాష్ట్రాలన్నింటిలో తెలంగాణ అట్టడుగుకు దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో యునిసెఫ్ దక్షిణ భారతదేశ కో ఆర్డినేటర్ రసూల్ అహ్మద్, తెలంగాణ కో ఆర్డినేటర్ డేవిడ్‌తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల నుంచి 128 మంది ప్రతినిధులు పాల్గొని సమస్యలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ తీర్మానాలను వివిధ రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లి వాటి మ్యానిఫెస్టోలో పెట్టేలా కృషి చేయనున్నట్టు బాలచంద్రం తెలిపారు.

ఐక్యరాజ్యసమితి సభ్యత్వం కోసం పాలస్తీనా అభ్యర్థన

ఐక్యరాజ్యసమితిలో పూర్తి స్థాయి సభ్యదేశంగా చేర్చుకోవాలని పాలస్తీనా అథారిటీ అధికారికంగా అభ్యర్థించింది. పాలస్తీనా 2012 నుండి ఐక్యరాజ్య సమితిలో పరిశీలక దేశం హోదాను కలిగి ఉంది. శాశ్వత సభ్యత్వం ఉంటేనే పాలస్తీనా రాజ్యానికి గుర్తింపు ఉంటుంది. అయితే దీనిని అమెరికా దన్నుతో ఇజ్రాయెల్ వ్యతిరేకిస్తుంది. "ఈ రోజు పాలస్తీనా దేశం, పాలస్తీనా నాయకత్వం సూచనల మేరకు, మా సభ్యత్వ దరఖాస్తును పునరుద్ధరించమని అభ్యర్థిస్తూ సెక్రటరీ జనరల్‌కు లేఖ పంపింది" అని ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనా అథారిటీ శాశ్వత రాయబారి రియాద్ మన్సూర్ మంగళవారం ఎక్స్‌లో రాసిన ఒక పోస్ట్‌లో చెప్పాడు. ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌కు రాసిన ప్రత్యేక లేఖలో, అరబ్ గ్రూప్, ఇస్లామిక్ సహకార సంస్థ, నాన్-అలైన్డ్ మూవ్‌మెంట్ అన్నీ మన్సూర్ అభ్యర్థనకు మద్దతు ఇచ్చాయి.

1967లో సంభవించిన ఆరు రోజుల యుద్ధం ప్రారంభమయ్యే ముందు పాలస్తీనాగా పరిగణించబడే భూభాగంపై పాలస్తీనా దేశ సార్వభౌమాధికారాన్ని పాలస్తీనా అథారిటీ ప్రకటించింది. ఇందులో గాజా, మొత్తం వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేం ఉన్నాయి. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు "పాలస్తీనా రాజ్యం" ఆలోచనను పదేపదే తిరస్కరించాడు. ఈ ప్రాంతాలన్నీ భాగమైన "జోర్డాన్‌కు పశ్చిమానగల యావత్ ప్రాంతం ఇజ్రాయెల్ భద్రతా నియంత్రణ కింద ఉంటుంది" అని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించాడు.



వెస్ట్ బ్యాంక్‌లోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే పూర్తి ఇజ్రాయెలీ మిలిటరీ, పౌర నియంత్రణలో ఉన్నాయి. అయితే గాజా హమాస్ పాలనలో ఉంది. పాలస్తీనా అథారిటీ ఇజ్రాయెల్‌ను గుర్తించడం, చర్చలు జరపడం చట్టవిరుద్ధమైన చర్యగా హమస్ భావిస్తోంది.

ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం కోసం అభ్యర్థించే దరఖాస్తులను 15 సభ్య దేశాల ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదించటానికి ముందు సెక్రటరీ జనరల్ ఆమోదించాలి. పాలస్తీనా అథారిటీ 2011 లో ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసింది. కానీ ఆ దరఖాస్తు ఎన్నడూ భద్రతా మండలి ఆమోదం కోసం వెళ్లలేదు. ఒకవేళ అటువంటి దరఖాస్తును భద్రతా మండలిలోని మెజారిటీ సభ్యదేశాలు ఆమోదిస్తే తాను తనకున్న వీటో అధికారాన్ని వినియోగిస్తానని అమెరికా ప్రకటించటం వల్లనే పాలస్తీనాకు ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం రాలేదు. మరుసటి సంవత్సరం ఐక్యరాజ్య సమితి పాలస్తీనా స్థితిని "సభ్యులు కాని పరిశీలక సంస్థ" నుండి "సభ్యులు కాని పరిశీలక దేశం"గా అప్‌గ్రేడ్ చేసింది. ఇటువంటి హోదా పాలస్తీనా, వాటికన్ సిటీలకు మాత్రమే ఉంది.

పాలస్తీనా అథారిటీ పునరుద్ధరించిన దరఖాస్తు మళ్లీ అమెరికా వీటోకు గురయ్యే ప్రమాదం ఉన్నప్పటికీ, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా జరిగే ఏదైనా భద్రతా మండలి నిర్ణయాన్ని వీటో చేయకుండా ఉండటానికి అమెరికా సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు ఇచ్చింది. గత నెల చివర్లో భద్రతా మండలిలో అమెరికా ఓటింగ్‌కు దూరంగా ఉండటం వల్లనే గాజాలో తక్షణ కాల్పుల విరమణను డిమాండ్ చేస్తూ ఒక తీర్మానాన్ని భద్రతా మండలి ఆమోదించగలిగింది. ఇజ్రాయెల్‌కు తన సైనిక మద్దతును కొనసాగిస్తున్నప్పటికీ, భద్రతా మండలిలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఆమోదించబడిన తీర్మానాన్ని అమెరికా వీటో చేయకపోవటం ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మధ్య నెలకొన్న విభేదాలకు సంకేతంగా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఐక్యరాజ్య సమితిలోని దాదాపు 140 సభ్య దేశాలు ఇప్పటికే పాలస్తీనాను ఒక దేశంగా గుర్తించాయి.

ఉక్రెయిన్ ఫ్రంట్ లైన్ పతనం అవుతుందని

మద్దతుదారుల ఆందోళన - మీడియా

ఈ వేసవిలో ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థను రష్యా ఛేదించగలదని ఉక్రెయిన్‌లోను, దాని పాశ్చాత్య మద్దతుదారులలోను ఆందోళనలు పెరుగుతున్నాయని పాశ్చాత్య మీడియా రాస్తోంది. పాశ్చాత్య దేశాల నుండి రావలసిన ఆయుధాలు సకాలంలో రాకపోవటంవల్ల యుద్ధ క్షేత్రంలో ఉక్రెయిన్ కు భారీ నష్టం కలుగుతోంది. ప్రెసిడెంట్ వ్లాదిమిర్ జెలెన్స్కీ గత వారం వాషింగ్టన్ పోస్ట్‌తో మాట్లాడుతూ ఫ్రంట్ లైన్ పొడవును తగ్గించి, దానిని రక్షించుకునేందుకు తమకున్న పరిమిత ఆయుధాలను, సైనికుల సంఖ్యను ఉపయోగించడానికి ఉక్రెయిన్ దళాలు మరింత వెనక్కి తగ్గవలసి ఉంటుందని చెప్పాడు. "ఫ్రంట్ లైన్ విచ్ఛిన్నమైతే, రష్యన్లు ఉక్రెయిన్‌కు చెందిన పెద్ద నగరాలకు చేరుకోవచ్చు" అని ఆయన హెచ్చరించాడు.

ఉక్రెయిన్‌తో పోల్చితే రష్యా కాల్చిన ఫిరంగి షెల్స్ నిష్పత్తి సంవత్సరం ప్రారంభం నుండి 3:1 నుండి 7:1కి పెరిగిందని బ్లూమ్‌బెర్గ్ బుధవారం రిపోర్ట్ చేసింది.

పాశ్చాత్య దేశాలు దానం చేసిన ఆయుధ వ్యవస్థలు రష్యా కంటే మెరుగైనవిగా భావించబడుతున్నందున, సంబంధిత విదేశీ దాతలు నిష్పత్తిని 7:3కి మెరుగుపరచాలని భావిస్తున్నారని బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. ఉక్రెయిన్ సైనికాధికారుల అంచనా మరింత నిరాశాజనకంగా ఉంది. ఫ్రంట్ లైన్ పతనం అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్టు వారు భావిస్తున్నారు. రష్యాను నిలువరించగల సాంకేతికతగానీ, సైనిక బలంగానీ ఉక్రెయిన్‌కు లేవని ఒక ఉన్నత స్థాయి సైనికాధికారి బ్లూమ్‌బెర్గ్‌కి తెలిపారు. ఇటువంటి అంచనా ఉక్రేనియన్ సాయుధ దళాల కమాండర్‌గా ఉన్న వాలెరీ జలుజ్నీ నాయకత్వంలో పనిచేసిన సైనికాధికారుల నుండి వచ్చింది. ఫిబ్రవరి ప్రారంభంలో జెలెన్‌స్కీ వాలెరీ జలుజ్నీ ఉక్రేనియన్ సాయుధ దళాల కమాండర్ పదవి నుంచి తొలిగించాడు. రష్యా సామర్థ్యాన్ని తక్కువ అంచనా వేయకూడదని ఈ సైనికాధికారులు హెచ్చరిస్తున్నారు.

